Re_d No. N. 45 M. 3813

ఒక అణా

102864

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ పుష్య శు॥ ౧౧ (౭-౪-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౬౯

★ బార్డియాలో బ్రిటిషుసేనలు చేరుట ★

★ రుమేనియాలో జర్మనులపై ప్రతి కూలాందోళన ★

బ్రిటిషు సామ్రాజ్య సేనల అఖండ విజయము

బార్డియా నగరపతనము

టోబ్రుకువైపు బ్రిటిషుసేనల ప్రయాణము

ఆఫ్రికాలో పడమటి ఎడారియందు ఇటాలీయులపై బ్రిటిషువారు క్రొత్తగా ప్రారంభించినదాడి ఇంతవరకు ఆశ్చర్యకరమైన విజయపరంపరతో సాగుచున్నది. ఇటాలీయులు లిబియాలో నుండి ఈజిప్టుపైకి దాడివెడలవలెనని ఈజిప్టుసరిహద్దుదాటి కొద్దిమైళ్ళదూరము అదేశములోనికి వచ్చి ముందుసన్నాహముల కై వేచియుండగానే అటు అల్బేనియా వైపున గ్రీసుతోకూడ యుద్ధము పెట్టుకొనిరి. ఇదేసమయమని బ్రిటిషువారు ఈజిప్టులోకివచ్చిన ఇటాలీయసేనల తరుముకొనుచు లిబియాలోని బార్డియావరకు నెట్టుకొనిపోయినట్లుచూచియుంటిమి. ఇపుడు బ్రిటిషుసేనలు బార్డియానుకూడ వశపరచుకొని దానికి ఎగువనుండే టోబ్రుకువైపునడచిపోవుచున్నవి.

బార్డియాను వశపరచుకొనుటకై సన్నాహములు జరుగుచుండినసంగతిని, జనవరి ౩వతేదిఉదయము బ్రిటిషు సేనలతోకలిసి పోరాడుచున్న అస్ట్రేలియా సైనికదళములు బార్డియారక్షణకై ఇటాలీయులు ఏర్పాటుచేసియుండిన కొన్ని దుర్గస్థానములను భేదించినసంగతిని గతసంచికలో చూచియుంటిమి. బార్డియానుపట్టుకొనుటకై నిర్ణయించబడిన పథకముప్రకారము పనులు ఈజనవరి ౧వతేది సాయంకాలము బార్డియాలో ఇటాలీయసేనలఏర్పాటులను భగ్నముచేయుటకై బ్రిటిషు విమానాల తీవ్రదాడులతో ప్రారంభముఅయినవి. ఈదాడులు అరాత్రియంతయుజరిగినవి. ఈనిరంతరముగాసాగిన విమానాలదాడులను చూచి ఇటాలీయులు అవేకువనేసేనలపోరాటము ప్రారంభమగునని తలచిరిగాని అట్లుకాలేదు ౨వతేది రాత్రియంతయు ఇదేబాంబులదాడిసాగెను. మరలవేకువజాముకచ్చుసరికి బ్రిటిషునౌకలుకూడ సముద్రభాగమునుండి బార్డియాకోటలపైకి ఫిరంగులను ప్రయోగించినవి. అనేకలను ఎదిరించి తెరిమివేయుటకు బార్డియాలోని ఇటాలీయులు విమానములుపంపగా, అవిమానాలలోమూడింటిని బ్రిటిషువిమానికులుసముద్రములోకికూల్చిరి. తక్కినఇటాలీయవిమానాలు తిరిగిస్వస్థానములకు చేరలేనంతపెద్ద దెబ్బలనుతినియుండవచ్చునని “రూటరు” ప్రతినిధి చెప్పుచున్నాడు ఉషఃకాలమయినతర్వాత బ్రిటిషుసామ్రాజ్యసేనలు అందులోచేరిన ఆస్ట్రేలియాసేనల నాయకత్వమున బార్డియా నురక్షించు దుర్గములను భేదించుటకు ప్రారంభించినవి. ౩వతేదిఉదయం ౯గం అగుసరికి అనగా పోరాటముప్రారంభమైన ౫గంటలకాలంలోనే అగ్రగాములుగు ఆస్ట్రేలియాసేనలు బార్డియా దుర్గములలో ఒకభాగమును భేదించినవి.

౩వతేది సాయంకాలమగునప్పటికి బ్రిటిషుసేనలు ఆదుర్గముల మధ్యభాగమునుజొచ్చినవి సగా మొత్తము ౯మైళ్లలో ౨౫మైళ్లవరకు భేదించుకొనిపోయెనని అర్థము ౪వతేదినాటికి బార్డియాను రక్షించుచుండిన ఇటాలీయ సైనికులలో నాల్గవవంతు బ్రిటిషుసామ్రాజ్యసేనల అగ్రగాములగు ఆస్ట్రేలియా సేనలకు లొంగినవి. ౪వతేది సాయంకాలమునాటికి బార్డియా దుర్గములలో ఉత్తరభాగమందలి ఇటాలీయసేనలన్నియు శత్రుసేనలకులొంగినవి. బార్డియాపట్టణపు ఈశాన్యభాగమందు బ్రిటిషుపహారాసేనలు దుర్గములను దాటి పట్టణములోపలికే ప్రవేశించినవి? ఈప్రక్క బ్రిటిషుసామ్రాజ్యసేనలు బార్డియాను పట్టుకొనుటకు యత్నించుచుండ, బార్డియానుండి ఎగువనున్న టోబ్రుకు పోవురోడ్డును జర్మనీకి ప్రాన్స లొంగియుండరాదని వాదించు డీగాలుపక్షమునచేరి బ్రిటిషువారి వైపున పనిచేయుచున్న ఫ్రెంచిసైనికదళములు కొన్ని ఛేదించి, బార్డియానుండి ఇటాలీయసేనలు టోబ్రుకు పరుగెత్తిపోకుండ జేసినవి.

జనవరి౬వతేది సాయంకాలము ౬గంటలకు కొంచెముముందు ఆస్ట్రేలియా కాల్బలము బార్డియాను తుదివరకు రక్షించుచుండిన ఇటాలీయ సైనికదళములను లొంగదీసి, బార్డియాప్రభుత్వభవనముపైనుండి ఇటాలీయపతాకమును దించివేసినవి.

ఇంతవరకుతేలిన లెక్కలనుబట్టి ఈబార్డియాదాడిలో బ్రిటిషువారికి మొత్తము మూడువేల ఇటాలీయసైనికులును ౫గురుగొప్ప సైనికాధికారులును ఖైదీలైనారు ఆస్ట్రేలియావారిలో గాయపడినవారైతే నేమి, మరణించినవారైతే నేమి ౫౦౦మందికి మించుటలేదు. బార్డియా రక్షణకై ఇటాలీయసేనలుంచుకొన్న మరతుపాకులు, మందులు మున్నగుయుద్ధసామగ్రి దాదాపుఅంతయు ఇపుడు బ్రిటిషువారికి వశమైనది.

బార్డియాపతనమునకుముందే ఇటలీలో కొంటుసియానోగారి పత్రికయగు “టెలిగ్రాఫో” యొక్క సంపాదకుడు సైనారీ అన్సాల్డోగారు జనవరి ౫వతేదినాడు రేడియోలోఉపన్యసించుచు, బార్డియా ఒక పెద్దకోటగాదనియు, అందువల్లఅది బ్రిటిషువారికి వశమైనను అంతగొప్పనష్టమేదిగానిలేదనియు, ఇంతకాలము అదిఇటలీసేనలవశంలోఉండినదంటే అదంతయు ఇటాలీయుల పరాక్రమమువల్లనే సాధ్యమవలెననియుచెప్పి ఇటలీప్రజలను బార్డియాపతనవార్తను మనస్సులో ఎట్టిఆందోళనలేకుండవినుటకు సిద్ధము చేయబట్టినాడు.

అయితేబార్డియా బ్రిటిషువారికి చిక్కినందువల్ల నిజంగా ఎంతమాత్రంబాధము ఇటలీవారికి ఎంతమాత్రంనష్టము? ఈవిషయమై “రూటరు” విలేఖరి చెప్పుచున్నదేమనగా బార్డియా చిక్కినందువల్ల బ్రిటిషువారు ఆఫ్రికాలో ఇటాలీయులపై ఇంకను సాగించదలచినదాడుల విజయమునమ్మకముగాకలుగునని చెప్పవీలుండకపోయినను, ఈజిప్టులో బ్రిటిషువారికి ఇటాలీయభయముతొలగుటఒకటియు, ఇటాలీయఅపజయవార్తలు ఆఫ్రికాలో ఇతరప్రాంతాలలోని ఇటాలీయసేనలకు ఒకవిధమైన అధైర్యముకలిగించుటఒకటియు బ్రిటిషువారికి అనుకూలములైన ఫలితములేయగును సిడీబర్రాని ఆక్రమణమొనర్చుకొని ఇంతవరకు బ్రిటిషువారికి ౭౦వేలమంది ఇటాలీయసైనికులు ఖైదీలుగచిక్కినారు. ఎంతో యుద్ధసామగ్రియు లభించినది ఇదిసామాన్యమేమియగును. లిబియాలో ఉండిన మొత్తము ఇటాలీయసైనికులు లక్షలలో అందులో మూడవవంతు ఇటాలీయసైనికులు బ్రిటిషువారికి వశమైనారు [illegible] బ్రిటిషుసేనలకు లిబియాలోనుండే పోలండ్ [illegible]

ఇపుడు బ్రిటిషుసామ్రాజ్యసేనలలో కొన్ని టోబ్రుకువైపు నడచిపోవుచున్నట్లు [illegible] బడినది.

బార్డియా దుర్గములనుపట్టుకొనుటకు బ్రిటిషుసామ్రాజ్యసేనలు ముందుకు సాగినతరువాతకూడ బ్రిటిషువిమానాలును, బ్రిటిషునౌకాదళమును బార్డియాపై తీవ్రమైనదాడిని సాగించుచునే యుండినవి. జనవరి ౨,౩,౪,౫ వతేదులలో రాత్రింబగళ్లుకూడ బ్రిటిషువిమానాలు బార్డియాలోని ఇటాలీయసేనలపైనను, వారల సామగ్రులపైనను, బాంబులనువేయుచునే యుండినవి.

నను, బాంబులనువేయుచునేయుండినవి. ఈదాడులవల్ల ఇటాలీయసేనలకు అపారమైననష్టముకలిగినది. బ్రిటిషునౌకాదళముకూడ ౪వతేదివరకు ప్రతిరోజు బార్డియాపైఫిరంగులను ప్రేల్చిపోవుచునేయుండినవి. ఈదాడులవల్లకూడ ఇటాలీయులకు చాలనష్టముకలిగినది.

బార్డియాముట్టడి ప్రారంభమైనతోడనే నూదాను, కెన్యాలలోకూడ బ్రిటిషుపహారాసేనలు ఇటాలీయసేనలపైబడి వేధించుచు నష్టముకలిగించుచున్నవి

ఇపుడు బ్రిటిషువిమానములు తూర్పుఆఫ్రికాలో ఇటలీవారిప్రదేశములపైదాడులను ఎక్కువచేసినవి

ఆఫ్రికాలోని ఇతరచోట్లకూడ దాడులుచేయబడుచున్నవి. వాటివల్లఇటాలీయులకు కలిగించబడిన నష్టములవివరములను తెల్పుటకిక్కడ అవకాశములేదు

అల్బేనియాలో ఇటలీ గ్రీసుల యుద్ధము

ఇపుడు అల్బేనియాలో గ్రీకుసేనలును ఇటాలీయసేనలును ఎల్బాసన్, పోగ్రాడెట్జు ప్రాంతంలో గొప్పపోరాటమునకు తలపడుచున్నట్లు వార్తలువచ్చినవి. ప్రతిరంగమునను కొద్దిగానోగొప్పగానో విజయములను సాధించుచున్నది గ్రీకుసేనలే ఇపుడుమంచుకాలమగుటవల్ల గ్రీకుసేనలు ప్రతిరోజు కొద్దికొద్దిగామాత్రమే ముందుకుపోవుచున్నవి. ప్రతిరోజువందలపైగా ఇటాలీయసైనికులు ఖైదీలుగాచిక్కుచున్నారు

జనవరి ౩వతేదినాటికి గ్రీకుసేనలు ‘బెరు’ నదినిదాటి దక్షిణరంగంలో మూడుమైళ్లుముందుకుసాగినవి. అవి టెపెలినినుండి వాలోనాకుపోవురోడ్డునుపట్టుకొనయత్నించుచున్నవి. బెర్సునది టెపెలినినుండి నైఋతిదిశగాపారును. మధ్యరంగంలో ఇదేతేదినాటికి గ్రీకుసేనలుబేరాటుకు అగ్నేయదిశన ౧౦ మైళ్ళదూరంలోనుండే డోబ్రాన్జిని వశపరచుకొనినవి జనవరి ౫వతేదినాటికి ఉత్తరరంగంలో గ్రీకులుముఖ్యములైన కొన్నిస్థానాలను పట్టుకొనిరి, ఇటాలీయులు వాలోనాకు వెనుకనున్నస్థానములకు చేరుకొనుచుండిరి. ఇటాలీయసేనలు ప్రతిరోజు తాముపోగొట్టుకొని యుండుటచే గ్రీకులవశమైన ప్రదేశములనుతిరిగి పట్టుకొనుటకై పోరాడుటయేగాని ప్రతిరోజు ఓడిపోవుచున్నవి.

బ్రిటిషువిమానాలు అల్బేనియాలో ఇటాలీయప్రదేశాలపై బాంబులువేయుచు నష్టముకలిగించుచునేయున్నవి. జనవరి ౨, ౪ వతేదులలో ఎల్బాసన్ మీద దాడులుజరిపినవి,

బ్రిటను, జర్మనీల యుద్ధము

ఒక్క జనవరి౬వతేది మంచు ఎక్కువగాపడుచుండుటవల్ల బ్రిటనుపై జర్మను విమానాలదాడులతీవ్రత తగ్గియుండెనేగాని, ౨వతేదినుండి౫వతేదివరకు ప్రతిరోజు దాడులు తీవ్రముగానుండినట్లు వార్తలుదెల్పుచున్నవి. ౨వతేదిరాత్రి దక్షిణవేల్సులోని కార్డిఫ్ అనేపట్టణంపై చిచ్చుబాంబులుపడి రెండుసినిమాలు చాలాపాడయ్యెను, ఇంకా దుకాణాలు, ఇండ్లుదెబ్బలుతిన్నవి. ౩వ తేది పగలు కెంటులో ఒక పట్టణంమీద చిన్నదాడి తప్పతేమరేదాడిలేదు. రాత్రి పశ్చిమఇంగ్లాండులో ఒకపట్టణంపై ఘోరమైనదాడిచే అనేకులు చచ్చుటయు, గాయపడుటయుజరిగెను. ౪వతేది రాత్రికూడ అదేపట్టణంపై ఘోరమైనదాడిజరిగి ౪ చర్చిలు ౪ బళ్లు, ౬ ఇండ్లు చాలాపాడైనవి ౩వతేది రాత్రి బ్రిస్టలు పట్టణంపై చాలఘోరమైనదాడిజరిగెను. ఎన్నోభవనములు పాడయ్యెను ౪వతేది రెండు జర్మనువిమానాలు ఇంగ్లాండుఆగ్నేయభాగంలో క్రిందికికూల్చబడెను. ఒకబ్రిటిషు వి మా న ం కూ డ జా డ లేదు. ౩వతేదిరాత్రి ఒక జర్మనువిమానము శతఘ్నులచే క్రిందకూల్చబడెను. ౪ వ తేదిరాత్రి పడమటిఇంగ్లాండులోని పట్టణంపైదాడిలోచాలమందిజనులుమరణించిరి. ౫వతేదిఉదయం ఆంగ్లియాపై బాంబులుపడుటవల్ల కొందరికిగాయాలయ్యెను. జనవరి ౪ వతేదితో అంతమయ్యేవారంలో జర్మనులవిమానాలు, బ్రిటిషువారిదొకటి విమానములు బ్రిటనుపై నాశమైనవి. ఇదేకాలంలో జర్మనీమీదికి దాడికైపోయిన బ్రిటిషువిమానాలు ఒకజర్మనువిమానం అడ్డురాగా క్రిందికికూ

౧౦ వ పేజీ చూడుడు

గొల్లకొండయే గోలకొండ అయ్యెను

చారిత్రికమైన సనదు

అనేక నూతన విషయములను తెలుపు సనదు

[ఇది గోలకొండకు సంబంధించిన శాసనము. గోలకొండకు సమీపములో రోజా అను గ్రామములో ఉన్న ఒక గొల్లవద్ద అతని పూర్వికుల కిచ్చిన సనదు కలదు- ఆసనదు ఫార్సీలోను తెనుగులోను ఉన్నది. రెండును ఒకే సమయములో గోలకొండ పాదుషాచేత వ్రాయించి యియ్యబడినవి. భాషను ఉన్నదున్నట్లుగా ఉంచినాము. ఈసనదులోని కొన్ని విశేషాలను మరొకమారు విశదపరుతును. ఇది గోలకొండ చరిత్రకు చాల అనుకూలించునని నా అభిప్రాయము.

సురవరము ప్రతాపరెడ్డి.]

శ్రీకే మానుగల్ ఉర్ఫె గోలుకొండ మహమ్మదునగరు నూచేపహికుండబున్యాదు పర్గణేహవేలి భాగానగరం మస్తూయపుర శే దనుగడుకొండయ్యా సాకిన్ గోలుకొండ రేపల్లెవాడ వలదు కొండయ్య బినుకొండయ్య ఇబ్బను కొండయ్య పదువా నియ బజానానే కౌరహూనానె వకౌను గోయానె వ దేశముఖానే వ దేశపాండ్యానే వపటేలియానె వ,సులకర్ణియానె వరాయానె, సుల్తాన్ అబ్దుల్లా బాదుషాకుతుబ్షాగారు ౧౦౫౬ సంవత్సరముల క్రిందట కిలాకట్టుట ౦ న ను ప్రయత్నంచేస్తే కుదురనందున బాదుషాతనము ఉపకైన సయ్యదు షామున్తఫా సాహెబు కాపరి సాకిన్ జౌరంగాబాదు వారలమొకొం గుల్బర్గా గారితో బాదుషాచేసీ బయాన్ ఏమన గా మా పెద్దలైన పెద్దమాలసుభుపా బాదు షా గారు ౯౬౪ సంవత్సరముల క్రిందట (భాగానగరము) దారౌసనగరముఅనుపేరుపెట్టి కిలాకట్టడము నకు ప్రయత్నముచేస్తే కుదురలేదు, సీసుకమ్మ గుట్ట అమీద కిలాకట్టడమునకుపులుగంపోస్తె ఆకికుదరలేదు. ఈకిలాకుదురలేదు, ఇప్పుడుమనముపులు గంపోసినాకుదురలేదుఅని అంలోచనచేస్తే ఆమురు షబుబాదుషాలో చేసిన బయాన్ ఏమనగా,(౧)వరంగల్ ప్రతాపరుద్ర మహారాజాగారికి దనుగరు కొండయ్య చాలాకరాపుతుచూయించి బోనగిరిఖిల్లాకూడా వరంగల్ ఖిల్లాకూడా ఈదనుగరు కొండయ్య పరంపర కట్టించేయించినట్లుగ మనదగ్గర కొండయ్యసనదులున్నవికదా! అందు నుగురించి ఆదేపరంపర అంఖిల్లా గోత్రిం [illegible] ఈకొండయ్యనుపిలిపించి సేవవిచారింతునని చెప్పి కొండయ్యను నాగజ్యరేపల్లెవాడనుంచి పిలిపించుకొని వందనాదిక్కి గులచేపూజించి మేముకిల్లా కట్టుటకునకుపులుగంపోసే ప్రయత్నంచేస్తే కుదుర లేదు, ఎందునిమిత్యార్థం? పూర్వము మీపరంపర వారు భోనగిరికిల్లా వరంగల్ ఖిల్లా కట్టిపున్నారు మీరుఆదేసంతలకొబట్టి ఇదికూడా మీవల్ల నేకావలెనుగాని ఇతరులవలననుంచి కాదని అడిగి చాలా మనవిచేసినందున కొండయ్య సమ్మతించి ఆక్కడ పినుఆదుగకదుచుపే తానువచ్చి యోచించిన యావత్తుకరామతు ౭యాను చేసి జెలతుచూయించి పాదుగోకల్దాసు భావిలో బంగారిపుతులీ [illegible] వున్నకరామతుచెప్పి అసలీమహత్తుఅంత చూపించి ఇదేకొండ [illegible] ౧౦౫౭ సం॥రముల క్రిందట అయినా [illegible] శుక్రవారము ౧౩ వ ఘడియ [illegible] పులిపోసినాడు తర్వాత కిలాకట్టుటకు సయ్యాసు చేయించినాడు. ఈకొండయ్యచూపించిన చెలువతోటి కిలాతయ్యారు అయినున్నది. కిలాతయ్యారు అయినప్పుడు [illegible] బాదుషా తమ [illegible] బయాన్ చేసినది ఏమనగా (౨) ఈసనుగరుకొండయ్య దేవ [illegible] ణముమండిపచ్చి మనవలమందు రేపల్లెవాడ [illegible] నాగజ్యద్రతోడుకొని మత్రితూతిపల్లిస్తున్న నిర [illegible] మల్లన్న మశముకట్టుకొని [illegible] మనకు తెలియలేదు, మనము పిలిపించి విచారింపితే బహుకరామతుచూపించి భావిలో బంగారి [illegible] నివదొలతుచూపించినాడు. [illegible] కనుక మనకోరికలు తీర్చి [illegible] నాడు, వీరితో [illegible] ఈకొండయ్యను ఏమి కావలెనో ఏమి [illegible] డో విచారించమని చెప్పిన [illegible] షాముదఫదు కాపరీగారు కొండయ్యతో [illegible] మహారాజా ఏమనగా! (కె,ఏ) కొండయ్యా [illegible] గారు ఏమికావలెనో ఏమి [illegible] అవిచారించమనిఅన్నాడు కనుక [illegible] కనుక నీకుఏమికావలెనో [illegible] విచారించగా మునుపటులో కొండయ్య చేసే

మాయామహారాజా ఇదికదా, పన్నెండు గొల్లకులాలకు రెండుకురుమకులాలకు నేను గురువును, యాదవపీఠానికిని అధికారివలె మాయగబును ఎప్పటికి గోలకొండఅశే పేరుపుంచేరి గొల్లకొండఅని అనవలసినది. శ్రీమాపరంపరలాబడిన ౧౨౬౫ సంవత్సరములనుండిజరుగుచువచ్చిన వరంగల్ ప్రతాపరుద్ర మహారాజుఇచ్చిన సనదుదూమక ఆజ్ఞమతాబిక మొహరుదస్తకతుతో మాకు సనదుఇచ్చేది, ఇది కాక గొల్లవాండ్లను కురుమవాండ్లను మానిచేసు కూడను, [illegible] ఆదేశము నంలక్ష్మి వెళ్లిపోతుంది ఇది గాక కిలాలోపటనున్న ఎల్లమ్మ ఒకటి కిలాబయటవున్న మల్లన్న మఠము, ఇవియావత్తు వున్నంతమేరము దోషావరుజమీను ఇవిమావిగావుండే [illegible] ఇవ్వవలసినది, ఇదిగాక ప్రతాపరుద్రమహారాజుఇచ్చిన ౧౨౬౫ బిరుదావళి ముస్తభా కిలాబు ఏమనగా మాయాదవపీఠము వెంట యాదవులున్న దొలిగొలిచి మహామ్మదీయున్న. స్వామికార్యదు రంధరున్ను దేవబ్రాహ్మణభక్తి పరులున్ను పదునాటసహోదరరాజులున్ను [illegible] మిలికి౦చాలు భుజకీర్తులు కిరీటము. భూచక్రగొడుగు అష్టాగిరిపాలిక సనుబొతు నగారా ధనుకొని పాలీ హనుమంతునిపాలి ఏనుగుమారథముకొ ఒంటె మీదధముకొ రణభేరి సింహతూలికడియాలు, మకరకుండలాలు సింహతలాట అంభారిమాహిమా యతబా గరుడపడిగెలున్న హనుమంతచక్రములున్ను అల్లాపస్తములున్ను శంఖాలున్ను కీరణమ్ములున్ను శ్రీరామకోటిలున్న సమస్తరాగాలున్న బసవచెక్రపుగొడుగులున్నా చుట్టుమీలెలున్నా జంగపుగొడుగులున్ను శ్రీరామకొని యాదవపీఠము నిర్ణయంబైనతారీఖు ౫౧౧౭ అక్షయసంవత్సర [illegible] ౧౫౫౬౫౦౦౨ రాజాధిరాజ ప్రతాపరుద్రమహారాజా యాదైయారురాజ్యములకు ఇచ్చినసన

మును తాబిను మరిమాతరేపు కైలాసు సుపీమవల్లన్న మరండీక్రింద పూదుగుల్ కచిరాడు న మరిమ్మతు హనేషామువాలకుబమాను సఫేలుబయటము, గూడునఱము. సుల్లగస్తిమస్తా ౩౦౫ బిగాను రామస్వామిగుట్టనద్దిముక్తా ౩౨౫ బిగాలుతోకపల్లి, జరామపల్లి, నలాతప్పపల్లి, బాలమ్మ నదీ పృథివోత్తమ నగొల్లలనురములదగ్గర రుసూంపాలు బసావురుసూం జాకీచేసినందున సనదుమతాబిక కొండయ్య [illegible] మతాబిక సర్కారు [illegible] జరుపవలసినది. ఈసనదుయందున్న దానిలో సర్కారుకి ఏమిబాకీ లేదు. ఈకార్యంనకుహక్ మాకు పంపకునదాకుగునఇచ్చి హమేశాఈగుగల్ చిరాఖునురమ్మతు చేయించవలసినది. పుత్రపౌత్ర పారంపార్యము హరి చంద్రదార్కం గవారి అంతలపులాము సూర్యచంద్రులుకున్నంత పర్యంతము ఏబాదుషాగద్దివేలినా సుఖంగారాజ్యములో జరిపించవలసినది. పదహస్తరాగాలున్నా శ్రీరామకోలనులున్నా పడిగ నాదములున్నా యమునకుడీశంఖములున్నా ఏకముఖున్నాక్షయున్న శంఖుచామరాలున్నా బసువశంఖుబిరుదులున్నా నాగడిపోరణాలున్నా [illegible] [illegible] బల్లానవట్టీలున్నా పట్టుపట్టీలున్నా [illegible] హారాలున్నా గంటలవడ్యాలమున్నా తెరుటవిరాంబులున్నా అశ్వముమొగముగు గములున్నా విశాహాను........ మురుపులతోటి ద్వాదేశమున్నా భాగవతభాగవతము ... ... యావత్తుబిరుదావళి ప్రతాపరుద్రుడు ఇచ్చినము తాబిసమీసహుకంఇచ్చి [illegible] చేస్తూ వుండవలసినది. గోలకొండగద్ది ఏబాదుషావీలినప్పటికైన మాసిలసిలావాండ్లతో ఆశీర్వచనములు పాలుపాలుమతీసుకొనుచుండవలెను. ఏబాదుషా అయినకల్పిన్నటు ఆయితేగద్దికి హాజేరురాగలరు తురకతేగాని తెలుగతేకాని పాలుపాలుగ ఆశీర్వచనములు తీసుకొటూ పుత్రపౌత్రాభివృద్ధిగా హరిచంద్రార్కముగా సూర్యచంద్రాదులున్నంతపర్యంతరము సుఖముగా రాజ్యమేలుచుండవలసినది. బాదుషాగాదును తిరిగిపర్యంతరము మాపరంపరవాండ్లను సుబురాయిచేసి జౌరా నిరుపహరితోను పరగణాను రవాణచేసేది ఏ గాను మేకొని ఏసర్కారుగాని ఎక్కువ సర్కారు అనగా ఇక వైదికలోని సర్కారు మూలకెసరా రిబిలి మాసిలసిలావారికి హమేషా ఫదతుఇమ్మపటూ వుండవలసినది. అట్లుమువకు పుండవ్వులులా తెమాసంతవాండ్లు ఏమన్నప్పటికైనా హతెపెకొగలరు మాసంతతివాండ్లు కన్నీరు నించితే ఇన్నటినుంచి లక్ష్మీకన్నీరునంగముకొని వెళ్లిపోవును. నక్తి సగరాజులుపాలు గాగలరు ఇదిగాక మాయాదవసలములో ఒకపోరి మొకద్దమాసుమినహా లేతెమ్మ మొకద్దమా ఏమైనామేము విచారణచేసి పైసలాచేసుకోగలము కానిసర్కారువారు విచారించుటకునకు బిల్కూలు సర్కారు లేదు. ఇదిగాక ఈగోలకొండగద్దిక్రింద ఎన్నిరాజ్యములుంటే అన్నిరాజ్యములలోయున్న మల్లన్నజాతరాలు వీరప్పజాతర [illegible] మల్లన్న [illegible] వీరప్పమ్మా [illegible] చౌడమ్మ [illegible] ఎల్లచోలమ్మా [illegible] కొమ్మాణిమ్మా [illegible] ఈగదుజోగోనివర్ణమ సమ్మయా వైరాను రాజ్యాలలోవుండే పన్నెండు గొల్లకులాలు రెండుకురుమకులాలు పాలుసా [illegible] మాపరుసుం [illegible] మీరుగనదు మొహరుదస్కతుచేసి ఇవ్వమని కొండయ్యవిచారించితె పయ్యారుషామస్తాపా సాహెబుకాపరీగారు సమ్మతించి ఈకొండయ్యచేసినయావత్తుమాటను సుల్తాను అబ్దుల్లాబాదుషాకు చెప్పితే వారుసమ్మతించి ముందు ప్రతాపరుద్రుడు ఇవ్వబడినసనదు [illegible] రాజ్యములవుండేకనుక తమచేతు బేదక [illegible] సు ల్తానుఅబ్దుల్లా బాదుషాషా ఇచ్చేహుకుం మాచే సూ బే ద క్కు [illegible] వాండ్లు వుండేగొల్లయావత్తు పురాలలో వసూలుచేసుకొనేది. పన్నెండుగొల్లకులాలు రెండుకురుమకులాలదగ్గరఇల్లునకొటికిఒక్కరూపాయిభత్యం మ్యార్కలువున్న వాండ్లతో పునఒక్కరూపాయిభత్యంతీసుకునేది. గొర్లువున్న వాండ్లతో నబక్కొగొర్రెభత్యంతీసుకోవలసినది, ఆవులువున్న వాండ్లతోని వక్కరూపాయిభత్యంతీసుకోవలసినది, పెండ్లిలున్నవాండ్లవద్ద ఒక్కరూపాయిభత్యంతీసుకోనేది, చీరవాండ్లమేళములవద్ద అయిదురూపాయిలభత్యంతీసుకొనేది, మల్లన్న మరాలలో మల్లన్నమ్యాళ్ళల్లలో మకరంవక్కంటికి మ్యాళ్ళంవక్కంటికి అయిదురూపాయిల భత్యంతీసుకోవలసినది, తెల్లచీరలమ్యాళ్ళవాళ్ళవద్ద అయిదురూపాయిల భత్యంతీసుకోవలసినది, నుంచుబోనిమ్యాళ్ళంవద్ద అయిదురూపాయిలు తీసుకునేది, కొమ్ముఆండ్లమ్యాళ్ళంవద్ద అయిదురూపాయిలభత్యంతీసుకోవలసినది, [illegible] వద్ద అయిదురూపాయిలభత్యంతీసుకొనేది, దక్షిణకాశి కొలనుపాక్యలో [illegible] వుంచినమఠములో అయిదురూపాయిల భత్యంతీసుకునేది, సిద్దేశ్వర సిద్దయ్యను వుంచి మఠములో అయిదురూపాయిలు భత్యంతీసుకునేది, ఈరెండు దక్షిణకాశి కొలనుపాక్యలో గొల్లకురుమవాండ్ల మఠాలుచౌడమ్మమ్యాళ్ళంవాండ్లవద్ద అయిదురూపాయిలభత్యంతీసుకోవలసినది, మల్లు యాదైఅరు రాజ్యములలోవుండే జాతికులవాక్కు దనుంపనగరు యాదవపీఠము క్రిందవున్న మల్లు జాతరాల వాండ్లు పాలుపాలుగ యాదవపీఠానికి రుసుంకట్టగలరు. మా ఇత్తే కారిప్రకారం తెల్పించి భూదాన గోదానసమేతముగాతీసుకునేది, ఇందుకునక్కువహా మద్దతుఇచ్చి దౌరామీద హాజరువుండిసనూలుచేసిఇవ్వవలసినది. ఇదిసుల్తాను అబ్దుల్లా బాదుషాహుతుబుషా సమ్మతమున్రాసిఇచ్చిన మొహరుదస్కతువనదు, పర్మానా. ప్రతాపరుద్ర మహారాజాగారు ఇచ్చినసనదుమీద దస్కతుచేసిన పీఠములపేర్లు:-

పీఠములు

౧, శృంగేరి పీఠము, ౨. పుష్పగిరి పీఠము,
౩. విరూపాక్ష పీఠము, ౪. కనకమ్మ పీఠము,
౫ మాసెకాచార్యుల పీఠము,
౬. వివోదచారి పీఠము. ౭. కనుపర్తివారి పీఠము,
౮. వీరబోజన పీఠము. ౯. రామానుజ పీఠము,
౧౦. [illegible] పీఠము, ౧౧. ఈరమాలిగరాయుని పీఠము

సాక్షి [illegible] నాపురము

పన్నెండు గొల్లకులాలు

౧. యెర్రగొల్ల. ౨. ముష్టిగొల్ల, ౩. కరిణెగొల్ల,
౪. పాకనాటి గొల్ల, ౫. పూజగొల్ల,
౬. మొనటీటగొల్ల, ౭. నల్లసదనపుగొల్ల.
౮. గుజరాతిగొల్ల, ౯. గంపగొల్ల.
౧౦. పెయ్యగొల్ల. ౧౧. వెయ్యగొల్ల.
౧౨ సిద్దగొల్ల.

కురుమ కులాలు

౧. పత్తికంకణము, ౨. ఉన్ని కంకణము.

ఇట్లు విధేయుడు
యాదవదాసుడు
దస్తూరి సింగభూపాల్‌రావు,
సా. [illegible] గారు" అనివున్నది.

భువనగిరి

మత, న్యాయశాఖ మంత్రిగారిపర్యటన

(స్వ-వి.)

౨౭-౩-౧౩౫౦ ఫ.

ఇక్కడికి మతశాఖమంత్రిగారు వచ్చెదరని, మూడు నాలుగురోజులనుండి బసపరిశుభ్రము చేసినారు. స్థానికప్రముఖులకు తెల్పబడి చందాలుగూడ వసూలుచేయబడెను. ౨౬వ తేది ఆదివారము మూడుగంటలకు జిల్లానుండి అవ్వల్ తాలుక్దారుగారువచ్చినారు. ౪ గంటలకు శ్రీవారు జనగామరోడునుండి లోకల్ఫండుబంగ్లా (౧౦జు) లో మోటారుదిగగనే, ప్రభుత్వాధికారులు వకీళ్లు సాహుకార్లు స్వాగతమిచ్చినారు తర్వాత స్థానికదేవాలయాభిమానులు కొందరు శిథిలావస్థలోనున్నముఖ్యదేవాలయములు నాలుగు పునరుద్ధరణచేయ దలరనిఆశతో (దరఖాస్తులు) విజ్ఞప్తులనిచ్చిరి. పచ్చలకట్ట సోమేశ్వర ఆలయమునకు సంబంధించిన ఒకవిజ్ఞప్తి నిలీసికొని (దీనివిషయము ముందుమతశాఖలో కారవాయి నడిచియుండెను) ఆలోచించెదమనిచెప్పి, మిగతమూడు విజ్ఞప్తులతిరిగియిచ్చి (దర్గా) ఉర్సులకుపోవుచు, గ్రామంలోయున్న శ్రీ రామలింగేశ్వర దేవాలయముమాచెదమనిచెప్పి, అక్కడినుండి ౫ గంటలకు స్థానికమున్సిఫ్‌కోర్టుకువెళ్ళిరి, అక్కడగూడస్వాగతమియ్యబడెను అక్కడినుండి ౫ గంటలకు స్థానికక్లబ్బుకువెళ్ళగా విందుజరుపబడెను.

తర్వాత ౬ గంటలనుండి సభజరిగెను ఒక పఠాను శ్రీవారిపేర సభలో ఒక సన్మాన పత్రము సమర్పించెను. తర్వాత స్థానిక ప్రసిద్ధవకీలు మహమ్మదు అబ్బాసుగారు, శ్రీవారు బీహారునివాసులనియు మతశాఖామంత్రిగా యున్నందున మన పూర్వపుణ్యఫలమనిరి. తర్వాతఒక తెలుగువకీలుగారుగూడ ఉపన్యసించినారు తర్వాత శ్రీవారు ౧౫ నిమిషములు ఉపన్యసించుచు, రాష్ట్రములో అన్నిజిల్లాలకన్న జిల్లా నల్లగొండకు ఎక్కువరోజులు వచ్చితిననియు, ముఖ్యముగా యాదగిరిపల్లిఉత్సవము భువనగిరిలో చేరియున్నందున మూడు సారులు ఈ స్థలమును చూచితిననియు, ఇక్కడ భిక్షుకుల (కుంటి గ్రుడ్డి)కై భోజన, నివాసస్థలము చందామూలమున యేర్పాటు చేయవలయునని తాలూక్దారుగారు బాధ్యులుగానుండి శీఘ్రముగా కార్యరూపము దాల్చించ వలయుననిరి. గ్రామప్రజలు పటేలుపట్వారీలకు లోబడియుండురనియు వీరలమూలమున మనకు (ప్రభుత్వాధికారులకు) ఎక్కువ సౌఖ్యములు గలుగుననియు అందుకై ప్రభుత్వము వీరికి స్థిరఆస్థులను ఇచ్చినదనియు ఇటువంటిపదవి ముఖ్యమనియు ఉన్నత

అమీనుమహూర్చ్

పై అధికారులకు మొఱ

(ఒక విలేఖరి)

హుజూర్‌నగరము, ఇస్ఫందారు 3

హుజూరునగరము పోలీసుస్టేషనుకుచెందిన పోలీసుఅమీన్ పైకొన్ని గ్రాముల రైతులు అతనిచర్యల ఆక్షేపించుచు పైఅధికారులకు తెల్పుకొనిన ఫలితముగా పోలీసు సర్కిల్‌గారు విచారణచేయునుద్దేశ్యముతో ౨౯వ బహమన్ ౧౩౫౦ఫసలీ మంగళవారము తేది నిశ్చయించిరి. హుజూరునగరము తాలూకాకుచెందిన కొందరు ప్రముఖదేశముఖులను, కొన్నిగ్రామములపటేలు పట్వారీలను, రైతులను హుజూరునగరమునకు వచ్చునట్లును పైతేదీ పోలీసుస్టేషన్‌లో అమీనుగారిసమక్షములో విచారణ జరుగునట్లును ఏర్పాటుచేయబడెను. ఆప్రకారము కొందరు హుజూరునగరంవిచ్చేసియుండిరి కాని ఏకారణమువలననో ఆరోజువిచారణ కాకపోవుటయేగాక నేటివరకును తిరిగి విచారణసలుపు సన్నాహములును గనుపించుటలేదు. నేడు గాకున్న మరొకనాడు విచారణసలుపనిశ్చయించి, అమీనుగారిపై ఆరోపింపబడిననేరములు సక్రమముగా నిష్పక్షపాతబుద్ధితో విచారించుట పోలీసు ఉన్నతోద్యోగులఅభిప్రాయమేఅగుచో పైఅధికారులు రహస్యముగా ఆయా గ్రామాధులకువెళ్ళి ఆదర బుద్ధితో విచారించవలసి యుండును.

ఉద్యోగులు ఎక్కడనో ఉందురనియుచెప్పి బీదలవిషయములో సాహుకార్లు పటేలు పట్వారీలు ఎక్కువసహాయకారులుగా యుండవలయునని చెప్పిసభచాలించిరి తర్వాత మోటరుసెక్కి నగరము వెళ్లిరి. తాలూక్దారుగూడ అప్పుడే జిల్లాకువెళ్లిపోయిరి. గ్రామజనులు శ్రీరామలింగేశ్వరఆలయమువద్ద శ్రీవారికొరకు 2 గంటలవరకు ఎదిరిచూచి నగరమువెళ్ళిపోయినరని తెలియగా వారివారి గృహములకువెళ్లిపోయినారు.

సర్కారి పన్ను

ఇక్కడ సర్కారిరకం వసూలు చేయుచున్నారు. రూపాయి ౧కి మూడు అణాలు మాఫీఇవ్వలేదని రెండు అణాలే మాఫీ యిచ్చినారని వసూలు చేయుచున్నారు. చుట్టుముట్టుపల్లెలలో మాఫీలులేవని మొత్తం రకం వసూలుచేయుచున్నట్లు తెలియుచున్నది.

పెబ్బేరు గ్రంథాలయము

ఆంధ్రమహాసభ

అధ్యక్షుల అభిప్రాయము

వనపర్తిసంస్థానములో చేరిన పెబ్బేరులోని గ్రంథాలయమును ౬టీలు ౨ ధమ్మ... భాధ్యక్షులు దర్శించి ఇట్లు అభిప్రాయమిచ్చినారు: —

నేడు పర్యటనసందర్భమున పెబ్బేరు మహాభూపాలగ్రంథాలయము దర్శించబడెను ఇట్టి పల్లెటూరిలో యీ గ్రంథాలయము సుమారు ౮ మాసములనుంచి క్రమపద్ధతిపైన నడిపించబడుటము చాలప్రశంసనీయము. ఈ గ్రామవాసులకు సమస్థానముపైన అభిమానముభక్తికలదని గ్రంథాలయముపేరు సూచించుచున్నది. సంవత్సరాదిలోనే గ్రంథాలయవార్షికోత్సవము జరిపి ఇంకనుఉత్సాహముతో పనిచేయవలెనని గ్రంథాలయకార్యకర్తలతో కోరుచున్నాము. నూతనగ్రంథాలయమైనను (౨౦౦౪) గ్రంథములుండడము యిక్కడ టపాసౌకర్యములేనందున దినపత్రికలేక నాల్గువారపత్రికలురావటము చాలా ప్రశంసనీయము. గ్రంథాలయము యిపుడున్న గృహము వకసం॥రముకొరకు శ్రీ సంబు శేషయ్యగారు అద్దెలేకుండ నేయిచ్చియున్నారు. ఈ గ్రంథాలయమునకు శ్రీ నారాయణరెడ్డి హైకోర్టువకీలు వనపర్తిగారు అధ్యక్షులుగా నున్నారు.

వారు యీగ్రంథాలయమునకు భవనము స్వంతమునుండికట్టించుటకువాగ్దత్తం చేసివున్నారని తెలిసివారుచేయుసహాయం చాలాసంతోషకరముగానున్నది.

తా॥ ౨౪ బహమన్ మం. రామచంద్రరావు,
సన్ ౧౩౫౦ ఫసలి. అధ్యక్షుడు.

చండూరుపట్టీ

గ్రామాధికార సంఘసమావేశం

(ఒ-వి)

30-3-50 తేదిన అత్రాపుబల్దాజిల్లా, షర్కితాలూకాలోచేరిన పుల్లెములను గ్రామమున శ్రీయుత మంత్రివేంకటేశ్వరరావు దేశపాండ్యగారి గృహమున శ్రీయుతులు పాల్వాయి నార్సింహారెడ్డి, శిరిప్రగడ రాంరావు, సిద్ధినారాయణరెడ్డి, పులిజాలహన్మంతరావుగారలుగల కార్యనిర్వాహకవర్గంతో, శ్రీయుతులు వేనుగంటి శ్రీనివాసరావు, కుందంనారాయణరెడ్డి, పాల్వాయి ధర్మారెడ్డి, పులిజాలసామురావు పులిజాలరంగారావు పులిజాల రాంచందర్‌రావు, కుంభంరాంరెడ్డి కాసులవరం రంగారెడ్డి, శిరిప్రగడ రాంకిషన్‌రావు, యాదగిరిరావు, శిరిప్రగడ శేషగిరిరావు వింజమూరినారాయణరావు ప్రముఖులు లిమ ఆస్థానసమావేశం జయప్రదంగాజరిపి, లోగాచేసిన తీర్మానములను పరిశీలిస్తు ఈక్రిందితీర్మానం యేకగ్రీవంగా అంగీకరించారు.

"ప్రతిసంవత్సరము మనసోదరులు పరీక్షార్థము జిల్లాకేంద్రాలకువచ్చి నాల్గయిదురోజులుగడిపెపోయిరు, గనుక, ప్రతిజిల్లాలో అక్కడపరీక్షలు జరుగుసమయములలో సభలు జరుపుఏర్పాటు చేయగలరని యీసంఘమువారుకేంద్రసంఘమువారిని ఈవిషయంలో తగుశ్రద్ధవహించెదరని ప్రార్థించుచున్నారు"

కేంద్రసంఘమువారు ఈతీర్మానాన్ని గమనిస్తూ మన (౧౬)జిల్లాలలో గ్రామాధికారులమధ్య ఐకమత్యంకలిగించగలందులకు శ్రద్ధవహిస్తారని ఆశిస్తాను.

రెడ్డివితంతుపునర్వివాహము.

(ఒకవిలేఖరి) ౨౫-౩-౫౦ఫ.

మిర్యాలగూడెము తాలూకాలోచేరిన అన్నవరము (పరగణా)లో రామచంద్రమ్మ యను 14సం. వయస్సుగల రెడ్డివితంతును ఎర్రబల్లికాపరస్తులగు శ్రీయుత బుచ్చిరెడ్డియను ౨౦సం. ల సు॥సు॥రా॥ శ్రీ మెరెడ్డి రంగారెడ్డిదేశముఖుగారి ప్రోత్సాహముచే మార్గశిర ౭ ౧౩గురువారము నాడు ముప్పవరము పెరుమాళ్ళసన్నిధిలో వివాహమాడెను. వధువుకు 8 సంవత్సరముల ప్రాయమున వివాహమయి ౧ సంవత్సరములోనే వితంతువయ్యెను. అమాయకురాలైన ఈ వితంతువును గాంచి శ్రీ దేశముఖుగారు కరుణామయులయి ఆమె తలిదండ్రిబంధువులతో చెప్పిరాగా ౩ పర్యాయములు లగ్ననిశ్చయం చేయించియుండిరి. గాని వారలు ఆధైర్యపడి కుతూహలముగాక వెనుకదీయుటచే 3 పర్యాయములు పునర్వివాహం ఆగిపోయినది. ఈసారి మిక్కిలి పట్టుదలతో నెరవేర్చిన శ్రీ దేశముఖుగారు మిగుల ప్రశంసార్హులు. వివాహకాలమున బ్రాహ్మణపురోహితుడురానందున దేవళయర్చకుడగు శ్రీవైష్ణవుడే వివాహమొనర్చెను. పెండ్లిలో పాల్గొనిన ముఖ్యమహాశయులు.

శ్రీయుత మెరెడ్డి వెంకటరెడ్డిగారు (దేశముఖులు నిడుమనూరు), శ్రీయుత ముప్పవరము లక్ష్మారెడ్డిగారు (దేశముఖులు), శ్రీయుత ముల్పూరెడ్డిగారు (దేశముఖులు, ముప్పవరము), పీరల రంగారెడ్డి (దేశముఖులు, అన్నవరము) గారికి తత్కార్యమునకు సహాయపడినవారలలో ముఖ్యులు.

ఈవివాహము మిర్యాలగూడెంతాలూకాలో ప్రథమము: ముందు అభిమానులందరు దీక్షవహించి శ్రీ దేశముఖుగారివలె అబలల పునర్వివాహములొనర్చి పుణ్యముగట్టుకొనెదరని మనవి.

జిజ్ఞాస

ఆర్యులారా! మనుస్మృతి ౯వ అధ్యాయమున "త్రీణివర్షాణి" యను ౯౦వ శ్లోకమునందు "కాలాదేతస్మాత్" అను సమాసమునకు పదవిభాగమును గోలకొండ పత్రికాముఖమున ప్రకటించి మా సంశయమును దూరమొనరింపగలరని ప్రార్థనము. ఇది యత్యావశ్యకమని యుపేక్ష వహింపకుందురుగాక!

ఇట్లువిధేయుడు
లక్ష్మీనారాయణ,
శ్రీ జోగినాథగ్రంథాలయ కార్యదర్శి.
జోగిపేట, మెదకుజిల్లా.
(3 ఇస్ఫందారు ౧౩౫౦ ఫసలి).

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర పుష్య శు॥ ౧౧

గురువారము

ప్రజాపాలనము

హిందూదేశములో ఎన్నడును ప్రజాపాలనములేకుండెను. హిందూస్థానీలు నిరంకుశ ప్రభుపాలనమునకే అలవాటు పడినట్టివారు అని సాధారణముగ ఆంగ్లరాజకీయవేత్తలనుచుందురు. ఎందుకనగా—ఇట్టి హిందూస్థానీలకు మేమైనా కొంత ప్రజాపాలన స్వరూపమును చూపించినాముచూడుడు- అని చెప్పుటకే యీ యెత్తంతయును. విన్నన్న చెప్పినదే వేదము. తెల్లదొరలు ఏమంటే అదేసరి అని భావించే వారే మనలోయెక్కువ. మనలోకూడ కొందరు రాజకీయనాయకులు బయలుదేరినారు. వారు అడ్డాదిడ్డిగా అభిప్రాయాలిచ్చుచుందురు. హిందూస్థానములో ప్రజాపాలనము (Democracy) లేకుండెను. అని ఖాయదె అజం జనాబ్ జిన్నాసాహెబ్‌గారు కొన్ని మాసాల క్రిందట హైద్రాబాదునకు వేంచేసినప్పుడు ఉస్మానియా విద్యాపీఠములో- ఎచ్చటనైతే చారిత్రికలో డాక్టర్ డిగ్రీవరకు బోధచేయుదురో అచ్చట— ఉపన్యసించియుండిరి. ఎవ్వరును అవును కాదు అని అనకపోయిరి. మరి మన నిజాంరాష్ట్రపు ఖాయదె మిల్లత్‌గారు అనగా నవాబ్ బహద్దర్యార్‌జంగుగారున్నూ అదేధోరణిలో ఉపన్యాసాలు చేయుచుండిరి. కాని మొన్నటి ఒక వార్తలో వారి రహస్యము బయట పడినది.

> ప్రశ్న:—ముస్లిములు విజేతలుకావున పరిపాలకులు. హిందువులు పరాజితులు. అందుచేపాలితులు అని మీరు చెప్పినారే. నేను కేవ్రు మహమ్మదీయుడ నగుదు ననుకొండి. నేనున్నూ పరిపాలకుడనుకానా? అందరమూ ముసల్మానులమైన మరి పాలితులెవరు? నిజాం గతియేమి?
>
> నవాబు జవాబు:—ఇస్లాం మతప్రకారము హైద్రాబాదు నిజాముకాజ్యపాలనా చిహ్నముమాత్రమే. అందరునూమహమ్మదీయులైన ప్రజా పరిపాలన కవకాశముకలదు.”

నవాబు బహద్దరుయార్జంగు బహద్దరుగారి పై సంభాషణలో మూడు అబద్ధాలున్నవి. ౧. ముస్లింములు విజేతలు అనుట. హిందువులు విజితులు అనుట. ౨. మ.ఘ.వ. నిజాంగారిని ఒక నామమాత్రపు “చిహ్నము”గా చేసివేయుట. ౩. అందరు ముసల్మానులైతే ప్రజా పరిపాలనము సాధ్యమగును అను కుతర్కము.

మాటిమాటికి ముస్లిములు జయించినవారనిన్ని హిందువులు జయింపబడినవారినిన్ని అనుట అధికప్రసంగము. ఇది చారిత్రిక విరుద్ధము. అజ్ఞానవిలసనము: ఇంగ్లీషువారు హిందువులనుండి సామ్రాజ్యాన్ని గెలుచుకొన్నారు. ముసల్మానుల నుండికాదు. తుదిచక్రవర్తి కన్నులపెరికిన వాన్ని శిక్షించినది మాధవజీసింధియా. తుదిచక్రవర్తినిరక్షించినదఅదేమాధవజీ సింధియా. వెల్లస్లీ ఘోరయుద్ధాలు చేసినది మహారాష్ట్రులతో! ముసల్మానులతో కాదు!! వారప్పుడు ఎచ్చటను ఈ విశాల భారతదేశములో ఇంగ్లీషువారికి లెక్కకు వచ్చేవారుగా కనబడలేదు. డల్హౌజీ తుది యుద్ధాలు సిక్కులతోచేసెను. ఇంగ్లీషువారిని వెనుకకు. దొబ్లించినది నేపాళ హిందువులు. ఇట్టివెన్నైన్ననునిదర్శనములనుచూపించ వచ్చును. ఇప్పుడు హిందువులును, ముసల్మానులు—ఉభయులును సమానముగా ఓడినవారే. సమానముగా “గులాములే”

ఇక రెండవ అంశము. మ. ఘ. వ. నిజాంగారు ఇస్లాం మతప్రకారము “రాజ్యపాలన చిహ్నము మాత్రమే” అను విషయము. ఈ యంశముపై ప్రభుత్వము వారి అభిప్రాయమేమో అది తెలిసిన తర్వాత అభిప్రాయ మియ్యబడును.

మూడవది. “హిందువులంతా ముసల్మానులైతే ప్రజాపరిపాలన కవకాశమున్నది” అనుముచ్చట. ఇంతవరకుప్రజా పరిపాలన మనదేశానికి తగదు అన్న ఖాయదెమిల్లత్‌గారు హిందువులందరును ముసల్మానులైతే ప్రజాపరిపాలన సాధ్యమౌతుంది అనుట శుద్ధ కుతర్కము. హిందువులందరు ముసల్మానులైతే ఏ ప్రజాపరిపాలనము సాధ్యమగునో ఆప్రజా పరిపాలనము కొద్దిపాటి ముసల్మానులే హిందువులైతే కానేరదా? హిందువులు ముసల్మానులును ఐకమత్యముతో మతాలుమార్చుకొనకుండా ఉండజాలరా? “ఖిలాఫతు” ఉద్యమముసాగించిన సంవత్సరాలలో హిందూ ముస్లిములకు ఐకమత్యమెట్లు సంభవమయ్యెను. ఇప్పుడును పల్లెలలో ఐకమత్యముతోలేరా? తప్పుడు నాయకులు నగరాలలో చేరుకొని అబద్ధ ప్రచారాలుచేసి బీద హిందూ ముసల్మానులకు అల్లిబొల్లి మాటలుచెప్పి ఎగలేపి ఉసికొల్పి కట్టెలిచ్చి కత్తులు చంకపెట్టించి పైతానును నెత్తికెక్కించి వారి ఘోరాలనుచూచి ఆనందించుట కవకాశాలు కలిగినందున ఈనాడిట్టి ఘోరలను వినవలసివచ్చెను.

భారతదేశములో ప్రాచీనమందు ప్రజా పరిపాలనము ఎన్నివిధాల ఈనాడు ఇంగ్లాండు, స్విట్జర్లండు, రష్యా, అమెరికాలలో కనబడుచున్నదో అన్నివిధాలా మన పూర్వులలోను ఉండెను. వేదకాలములో ప్రజాసమితులు, సభలు “పంచజనుల” సంఘములు రాజులనే శాసించుచుండెను. ఋష్యాశ్రమములకే రాజస్థానాలకన్న మించిన శక్తియుండెను. వైరాజ్యములు (రిపబ్లికులు) అనగా రాజులేకుండా ప్రజలే స్వపరిపాలన చేసుకొను రాజ్యాలుండెను. లచ్ఛవిక,కునింద, మాళవ, దేశాలిట్టివే. అవి నిన్న మొన్నటివికావు. బుద్ధభగవానుని కాలము నాటివి. ఆ బుద్ధభగవానుని ఆశీర్వచనము పొందియుండినట్టివి అవి.

బౌద్ధుల సంఘారామములన్నియు అధిక జనాభిప్రాయము (మెజారిటీ) ప్రకారము నడుచుచుండెను. వారిలో ఓట్లపద్ధతి యుండెను. ఓట్లను వారు “ఛందములు” అని పేర్కొనిరి. దక్షిణదేశమందు తమిళులలో ౧౦౦౦ వండ్ల క్రిందటివరకు గ్రామపంచాయితీలు ఓట్లచేతనే ఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధులచే నడుపబడుచుండెను. శివాజీకాలమువరకు పంచాయితిసంఘాలు ధనోద్భవ హింసోద్భవ (సివిల్ క్రిమినల్) వివాదముల (కేసుల) విచారించుచుండెను. ధర్మశాస్త్రములప్రకారము హిందూ రాజులు శాస్త్రబద్ధులైన రాజులు. శాస్త్రమనగా శాసనమే. అనగా ఈనాడు మనము దేనిని బాధ్యతాయుతే ప్రభుత్వము అందుమో అట్టిదానికే ప్రాచీనహిందూ రాజులు బద్ధులైయుండిరి. దానిని అతిక్రమించినవారికి వేనరాజుకైన ప్రాయశ్చిత్త మగుచుండెడిది. ఇంగ్లాండులో మొదటి ఛార్లసురాజును తలగొట్టినట్లు వేనరాజును ప్రజలు తుంటలువడ నరికివేసిరి. కావున భారతీయులకు ప్రజా పరిపాలనము లేకుండెను. వారికది పనికి రాదు. అని యెవ్వరైన తప్పుడుబోధలు బోధించిన వారు స్వార్థులు. అబద్ధప్రచారకులు, అని గమనింపవలసి యుండును.

అమెరికాకు నాజీలతో ఘర్షణ తప్పదు

రూజ్‌వెల్టు హెచ్చరిక

రూజ్‌వెల్టుగారు అమెరికాప్రభుత్వవిధానమును వివరించుచు ఒసగినఉపన్యాసములోని కడపటిభాగము లీదిగువ ప్రకటింపబడినవి:—

అమెరికాకు అపాయము

అమెరికాదేశమును, అమెరికాప్రజలను యుద్ధమునకు దూరముగనుంచవలయునను ఉద్దేశ్యముతో నేనుఈవిధానము ననుసరించుచున్నాను. ఒక గొప్పఉపద్రవాన్ని అమెరికావారు ఎదుర్కొనవలసివచ్చినది. సెప్టెంబరు నెలలో జర్మనీ, ఇటలీ, జపాను ప్రభుత్వములు ఒక ఒడంబడిక గావించుకొనినవి. ఈమూడురాజ్యాల విజృంభణమునకు అమెరికా అడ్డుతగిలినచో అమెరికాను యెదిరించుటకై ఈమూడురాజ్యములుకలసి తగుచర్యతీసికొనునను సూచన యీ ఒడంబడికయందున్నది. నాజీలు జర్మనీ రాజ్యముతో తృప్తిచెందక, ఐరోపాఖండమువంతయు స్వాధీనపరచుకొనవలయుననియు ఐరోపారాజ్యముల సంపత్తితో ప్రపంచమువందంతయు తమఆధిక్యతను స్థాపించుకొనవలయుననియు ఉద్దేశించుచున్నారు. ప్రజాయత్తపాలనమును విశ్వసించురాజ్యములకు నాజీలకు పొత్తుకుదురదని ఇటీవలనే హిట్లరు ఒక ప్రకటన గావించెను ఈకారణమువల్ల నాజీలకుమన కుఘర్షణతప్పదనియే చెప్పవచ్చును. బలప్రయోగముతో తమఉద్దేశములను సఫలపరచుకొన జర్మని ఇటలీలును ప్రయత్నించుచున్నంతకాలము సంధివిషయమై ఆలోచించుట నిరుపయోగము.

బ్రిటనుకు సహాయము

మహోపద్రవము అమెరికాపైబడకుండా బ్రిటను, గ్రీసులసేనలు ఐరోపాలోను, చైనాసేనలు ఆసియాలోను అడ్డుపడుచున్నవి దౌర్జన్యము నే ప్రమాణముగగైకొనిన రాజ్యములతో బ్రిటనుప్రజలు పోరాడుచున్నారు. ఈయుద్ధముపర్యవసానముపై అమెరికాభవిష్యత్తు శాంతి ఆధారపడియుండును. ఈసమయమున చేతులుకట్టుకొని ఊరకొన. మనము జర్మను ఇటలీ రాజ్యములను ప్రతిఘటించుచున్న బ్రిటనుకు సహాయముపడినచో యుద్ధోపద్రవము అమెరికాకు తప్పిపోవును. ఆ రాజ్యములు బ్రిటనును ఓడగొట్టి మనపైబడువరకు చేతులుకట్టుకొనిపూరకుండుట అపాయముతో కూడినది. మనబలమును మనము వృద్ధిచేసికొనుచు జర్మను. ఇటలీ రాజ్యాలతో పోరాడుచున్న రాజ్యాలకు అన్నివిధముల సహాయపడుటవల్ల అమెరికాకు క్షేమముకలుగును. సద్భావమును ప్రకటించుటకై అమెరికా ప్రభుత్వము బ్రిటనుకు సహాయముచేయుటలేదనియు, సైనికశాఖ నిపుణుల సలహానునుసరించి స్వదేశరక్షణ ప్రయోజనములోనే బ్రిటనుకు సహాయ మొసగబడుచున్నదని గుర్తెరుగవలెను

విషచికిత్సలు

హైదరాబాదు (దక్కను) ఇస్పందారు ౫ హైద్రాబాదులోని యూనాని సదర్ నిజామియా వైద్యాలయంలో పాము, తేలు, పిచ్చికుక్క, కుండెలుక మున్నగునవి కరిచిన విషచికిత్సచేయబడునని ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

టప్పాశాఖ

హైదరాబాదు (దక్కను), ఇస్పందారు౫ ౧౩౪౯ ఫసలి॥ నిజాంటప్పాశాఖనివేదిక అందినది అందలివిశేషాలేమనగా నివేదికా కాలములోకొత్తగా ౧౪౯ టప్పాలు తెరిచినారు. ౩౨౨ టప్పాపెట్టెలు ఏర్పాటు చేసినారు. మొత్తం రాష్ట్రములో ౧౦౭౯ టప్పాఖానాలున్నవి ౩కోట్ల౨౦లక్షల ౧౪౯౩౩ జాబులు టప్పాలో పంపబడినవి. మనిఆర్డర్లు ౧కోటిలాలక్షల చిల్లర మొత్తం పంపబడినవి.

ఖమ్మంకర్మం

ప్రభుత్వంవారి సవరణ

[మాకిదివరలో మాఖమ్మంవిలేఖకుడు ఖమ్మంలో తెనుగు బాలికలపాఠశాల ఎత్తివేసినవిషయమును తెలుపగా మేము సంపాదకీయములో విమర్శించియుంటిమి. అందుపై ప్రభుత్వప్రకటన శాఖాధికారిగారుమాకిట్లు తెలుపుచున్నారు. మా స్వకీయవిలేఖకుడును ఖమ్మంలో బాధ్యతగల పట్టణనాయకులును అచ్చటిబాలికల విద్యాస్థితిగతులేమో బళ్ళకుపోయిచూచి బాగా విచారించుకొని వివరముగా మాకు వ్రాసిపంపితే మేము సంతోషముతో యీవార్తను ప్రకటించగలము. ప్రకటనశాఖవారి శ్రద్ధకు మేము కృతజ్ఞతను తెలుపుకొనుచున్నాము. గో. ప.]

ప్రభుత్వ ప్రకటనశాఖవారి లేఖ

“అయ్యా,

మీ “ఖమ్మంకర్మం” అను సంపాదకీయము ౨౧-౧౧-౪౦నాటిది సరియైన వార్తపై ఆధారపడినదికాదు. నిజమేమనగా ఖమ్మంలో మూడు బాలికాపాఠశాల లున్నవి. రెండింటిలో ఉర్దూలో విద్యచెప్పుచున్నారు ఒకదానిలో తెనుగులోచెప్పుచుండిరి. అబాద్ ౧౩౪౯లో కొత్త విద్యాపునర్నిర్మాణ ప్రణాళికననుసరించి ఈమూడును ఒకచోచేర్చబడెను. దానిఫలితముగా అవన్ని ఒకటిగా చేయబడెను పంతుళ్ళు పూర్వము వారేయున్నారు. విద్య ఉర్దూలోను తెనుగులోను సాగుచున్నది మూటిని ఒకచో కలుపుటవలన బడికిమంచి ఆవరణములభించినది, దానిపై పర్యవేక్షణకూడా బాగా జరుగుచున్నది.

మొత్తము౨౧౩పిల్లలలో ౧౭౦మందికి ఉర్దూలో చెప్పించుచున్నారు, ౪౩మందికి తెనుగులో చెప్పించుచున్నారు, ఒక భాష నిర్బంధముగా చదువుమనికాని ఒకటి నిర్బంధముగా వదలివేయుమనికాని బాలికలను నిర్బంధించుటలేదు.

ఈసమాధానాన్ని మీపత్రికలో ప్రకటించితే బాగుంటుంది.

ఇట్లు

(సంతకము)ప్రకటనశాఖా డైరెక్టరుగారు

జనాభా

హైదరాబాదు (దక్కను), ఇస్పందారు౫ ప్రభుత్వమువారిట్లు ప్రకటించుచున్నారు: ఈసంవత్సరము జనాభా లెక్కలను ౨౫ ఫర్వర్ది ౧౩౫౦నాడు తుదిమారుగా లెక్కించబడును. ౧ఫర్వర్దినుండి ౧౫ఫర్వర్దివరకు పరిగణనము చేయబడును. ౧౬నుండి ౨౪ఫర్వర్దివరకు తనిఖీచేయబడును. ౨౫నాడు తుదిపరిగణ జరుగును.

హైద్రాబాదు బజారు ధరలు

తేది ౨౯-౩-౫౦ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లుతూకమున ధరలన్నీ హాలీకే

	పల్లా ౧కి ధర		
	రూ	అ	పై
బియ్యము			
కిచిడి సాంబర్లు	౨౨	౦	౦
సంబర్లు	౨౨	౦	౦
ఢిల్లీతోగాలు	౨౧	౦	౦
రాంసాగర్లు	బజారులోలేవు		
వానక్రోం	౧౬	౦	౦ నుంచి
	౨౧	౦	౦ వరకు
(కొత్త పాత ధాన్యాన్ని బట్టి)			
ఆర్కాటీ	౨౦	౦	౦
సోనామణి	౧౫ నుండి ౨౦వరకు		
బుడుములు	౧౪	౮	౦
దేశావరి	౧౫	౮	౦
గోధుమలు	౧౩	౦	౦
బన్సీ	౧౩	౦	౦
లమ్కూరీ	౧౩	౦	౦
పోటీయా	౧౬	౦	౦
ఎర్రగోధుమలు	౧౨	౫	౦
జొన్నలు	౯	౪	౦
తెల్లజొన్నలు	౯	౧౨	౦
పచ్చజొన్నలు	౩	౪	౦
మడికట్టుజొన్నలు	౩	౮	౦
పెసలు	౧౧	౮	౦
కందులు	౮	౦	౦
మినుములు	౧౦	౮	౦
లంకలు	౧౨	౦	౦
సజ్జలు	౩	౮	౦
కుసుమలు	౩	౪	౦
పప్పు			
పెసరపప్పు	౧౫	౮	౦
కంది ,,	౧౬	౦	౦
పేరిపెసర,,	౧౯	౦	౦
లంక ,,	౧౩	౮	౦
మినుప ,,	౧౭	౦	౦
పెసర ,,	౧౭	౮	౦
బెల్లము	౧౧ ౦ ౦ ౧౧	౦	౦
ఉప్పు	౧౧	౪	౦
ఉల్లిగడ్డ	౯	౮	౦
తెల్లపరుగు	౧౨ నుంచి ౨౦ వరకు		
చక్కెర రమణము (౪౦ సే)			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు,, ,,	౧౩	౧౨	౦
౺ర్యాక్కర ,, పల్ల	౧౬	౨	౦
దగ్గుచక్కెర,,(౪౦ సే)	౧౬	౧౨	౦
ఎల్లిగడ్డ ౧౨సే	౫	౪	౦
అల్లం ,, ,,	౧	౧౨	౦
మానము ౧౨ సే			
కొబ్బరినూనె	౪	౮	౦
కుసుమనూనె ,,	౩	[illegible]	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుశనగనూనె ,,	౨	౧౪	౦
పుంటినూనె ,,			
కిరోసీన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
నెయ్యి దిమణము ౧౦ సే			
పిరపునెయ్యి ,, ,,	౪౨	౦	౦
తెలంగానా ,, ,,	౪౦	౦	౦
ఎండ్పత్తి పెట్టె ౧ కి౦౧		౨	౦
బంగారు తు ౧కి	౫౦	౨	౦
వెండి ౧౦౦ తు	౬౭	౮	౦
తు ౧కి	౦	౧౧	౨
పవరిణ్ ౧కి కల్దారు రూ	౨౭	౮	౦
మారకం			
హాలీకి కల్దార్లు	౧౫	౧౩	౦
కల్దారుకు హాలీలు	౧౫	౧౧	౦
ఆముదాలు బస్తా	౧౧	౪	౦
వేరుశెనగ	౮	౪	౦
బుడ్డలు పల్లా౧కి	౮	౪	౦
పప్పు పల్లా౧కి	౧౨	౦	౦

గమనిక:—

ధరలు వీలైనంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము. అయినను ఏమైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకాజాలరు. ఈ నగరాలలో జిల్లాలలో వ్యాపారపు పేటలలోని గొప్పవర్తకులు తమదుకాణముల ప్రకటనలు మా పత్రికలో వేసికొనినవారి వ్యాపారానికి అభివృద్ధి ప్రచారము కలుగును.

అదృశ్య విమానాలు

జర్మనీవారికి లోబడియున్న ఆస్ట్రియాలో ఇపుడు క్రొత్తరకపు అదృశ్యవిమానాలు నిర్మించబడుచున్నవట. ఇవి ౨౫౦౦ అడుగుల ఎత్తున ఎగురునపుడు ఇపుడుండే విమానాలకు గాని కనిపించవట. ఇవి గంటకు ౩౫౦ మైళ్ళవేగంతో పోగలవట. వాటియింజనులకు ౧౧౦౦ గుఱ్ఱముల శక్తి యుండునట.

డాక్టర్ సి. ఆర్. రెడ్డిగారి షష్ఠిపూర్తి నిధి

౧౯౪౦ డిసంబరు ౨౫వ తేదినుండి ౧౯౪౧ జనవరి ౧వ తేదివరకు పైనిధికి మొత్తము రూ౧౩౫లు చేరినట్లును. ఇదివరలో చేరియున్న రూ౧౯౭౩౪-౧౩-౦లతో కలిసి ఇపుడు మొత్తము రూ౧౯౮౬౯-౧౩-౦లు అయినట్లును ఆంధ్రవిశ్వకళాపరిషత్తు రిజిస్ట్రారుగారు తెల్పుచున్నారు. ఈనిధికి రాబోవు మార్చినెలఆఖరునుంచి ఇక నెట్టి విరాళములు గాని స్వీకొనరాదని తీర్మానముచేయబడినట్లుకూడ తెలుపబడినది. ఈ మొత్తాలలో వనపర్తి రాణీ సాహెబాగారి రూ౧౫౦లును, న్యాయమూర్తులైన యల్.సి. హోర్విలుగారి రూ౨౫లును, డాక్టర్ పి. సి. మిటర్ గారి రూ౨౫లును గమనించదగినవి.

చెన్నూరు

ప్రజాసేవకుని అస్తమయము

విక్రమ సం॥ మార్గశిర బ॥ ౩౦ శనివారము రాత్రి చెన్నూరులో తమస్వంతగృహమునందు గోదావరీవాచనాలయమునకు కొంతకాలము సహాయకార్యదర్శిగను, కొంతకాలము కార్యదర్శిగనుండి యుత్సాహముతో పనిచేసిన బ్ర. శ్రీ వి. సీతారాంగారు తమ ౩౭ సం॥రముల ప్రాయమున జ్వరబాధితులై మృత్యువాతబడినారు. వీరియకాలమరణముచే వీరికుటుంబమునకు తీరని నష్టమువాటిల్లినది. వీరుతమజీవితమునందు చాలమందివిద్యార్థులకు సహాయము చేయుటయందును, ప్రజోపయోగములగువిషయములందును బహుశ్రద్ధతో కృషిసల్పియున్నారు. పరమేశ్వరుడు వీరియాత్మకు శాంతిప్రసాదించుగాక!

దోపిడిదొంగలతో స్త్రీలసాహసమైనపోరు

మియర్ ఖాని గ్రామంలో ఒక కంసాలివాని యింటిలో కొందరు దోపిడిదొంగలు ఒక అర్ధరాత్రివేళజొరబడి రుమాళలకోసం బాకు కత్తిని చూపి బెదిరించుచు, డబ్బుఉండేపెట్టెతాళము యివ్వవలసినదనిఅడిగిరి. ఇంటిలోనివారు ఇవ్వమని చెప్పగా, స్త్రీలచేతులపైనుండు నగలను బలాత్కారముగా తీసుకొనిరి. ఆ స్త్రీలు చాలా సాహసంతో పోరాడుటలో కొందరుదొంగలకు గాయాలయ్యెను. తుదకు ఆదొంగలు రూ. ౨౦౦౦ సొమ్ము తీసుకొనిపారిపోయిరి. ఈసందర్భంలో పోలీసువారు దొంగలనుపట్టుకొనుటకై వెదకుచు ఇంతవరకు ౨౪ మందిని అరెస్టుచేసినారు.

హిట్లరుతొలగించిన సైనికాధికారి

జర్మనిసైనికాధికారిగనుండిన జెనరల వాన్ బ్లాంబర్గుగారు ప్రస్తుతము ఒకకోటలో నిర్బంధమునందున్నాడని ఒకవార్తలందినను వచ్చినవి. ఇతనిని హిట్లరుఉద్యోగమునుండి ఎందులకుతొలగించినదిరూఢిగ తెలియదు కానిబ్రిటనుతో యుద్ధమునకు దిగుటకిది సమయముకాదనియు. జర్మనీ ఇటలీతోచేరి యుద్ధముజరిపిన జయముకలుగుట అసంభవమనియు వీరుమొదటినుండి అభిప్రాయము ప్రకటించుచుండిరనిమాత్రము అందరికి తెలియును. వీరిపదచ్యుతికి ప్రస్తుతమునిర్బంధమునకు ఆఅభిప్రాయములే కారణమేమో

విద్యాధికులైన స్త్రీలు వీథులూడ్చుట

పాకీపనివారు సమ్మెచేసి తిరిగి పనులలోచేరారు

థోల్ పూరు, జనవరి ౮

షాహపూరు సంస్థానము సమీపముగా మదన్ పూరాలో పాకీపనివారు సమ్మెచేయగా, కొంతమంది విద్యాధికులైన స్త్రీలు మూడురోజులు వీథులుఊడ్చిరి.

చీపుళ్ళు, చేటలుతీసుకొని విశాలహృదయులయిన ఈ స్త్రీలు వీధులలో పోగులుగాఉన్న చెత్తాచెదారముతీసివేసి, శుభ్రపరచిరి,

ఈ మహిళామణులు వీధులలోని పెంటలు తీయుచుండగా సమ్మెచేసిన పాకీపనివారుచూచి సిగ్గుపడిరి. తక్షణమే. ఎక్కువజీతాలను కోరుటమాని పనిలోకి వచ్చిచేరిరి.

బ్రిటను ఆహారసమస్య

బ్రిటనుకు విదేశాలనుండి ఆహారపదార్థములను తెచ్చేఓడలనుండి అనేకములు యుద్ధావసరములకై తీసికొనబడినందున, విదేశములనుండి తెప్పించేకొన్నిఆహారపదార్థాలను బ్రిటిషుప్రజలు దేశాభిమానంతో మానుకొనవలసివచ్చుచున్నది. ఇట్టిపదార్థాలలో నారింజపండ్లుతప్ప ఇతరములైన విదేశాలపండ్లు ఒకటియని ఇదివరలో గమనించియుంటిమి. అప్పుడేఆహారము శాఖమంత్రిగారు మాంసమువిషయంలోకూడ మున్ముందు కొన్ని నిబంధనలు చేయవలసివచ్చునని సూచన తెలిపియుండిరి. ఇప్పుడు ఆనిబంధనకూడ చేరినది. ఇంతవరకు ఒక్కొక్కరికి ౨౨పెన్నుల వెలగల మాంసము వారానికివచ్చుఏర్పాటుండగా ఇపుడు డిసంబరు ౩౦వ తేదినుండి వారానికి ఒక్కొక్కరికి ౧౮పెన్నిలమాంసము ఇచ్చుఏర్పాటు చేయబడినది. ఇపుడు బ్రిటనులో లభించేవస్తువులతోనే బ్రిటిషుప్రజలు కాలముగడుపుట మంచిదని ప్రబోధములు చేయబడుచున్నవి.

ఇపుడుజర్మనుసేన లుండుచోట్లు

ఇపుడుజర్మనుసేనలు అనేకచోట్లకు పంపబడుచున్నవి, ఇటలీలో బ్రిందిసీలోను. బారీలోను జర్మనువిమానాలున్నవి. ఇటలీకిజర్మనీనుండి విమానాలభాగాలు, ఆయుధాలు, ఆయుధాలలోఉపయోగించేమందుసామగ్రి, చిన్నటాంకులు టార్పిడోలు, జలాంతర్గాములు పంపబడుచున్నవి. ఈసేనలు, గ్రీసుతోయుద్ధంలో ఇటలీవారికి సహాయపడుటకని ఈవార్తలుతెచ్చినవారలు అనుచున్నారు.

ఆస్ట్రియానుండి ఫ్రాన్సుకుకూడ జర్మనుసేనలంపబడుచున్నవి. ఈసేనలుఇంతవరకు జర్మనులాక్రమించియుండని ఫ్రాన్సుభాగమును ఆక్రమించుటకొరకనిచెప్పుకొనుచున్నారు.

రుమేనియాలోకి ఇదివరలోపంపినజర్మనుసేనలుగాక ఇంకనుపంపుచున్నారు. రాబోవుమార్చి ఆఖరుకు రుమేనియాలో ౮ లక్షలసేనలు చేరియుండవచ్చును. రుమేనియాలో కమ్యూనిష్టులకును ఐరన్ గార్డులకును అంతఃకలహము ఏర్పడి అల్లకల్లోలముగుటవల్ల జర్మనులు రుమేనియాలో వ్యవసాయంవృద్ధిచేసి తమకుకావలసినవ్యవసాయ ఫలితాలను రుమేనియానుండి సంపాదించుకొనవలెననే ఉద్దేశ్యానికి విఘాతమేర్పడగలదేమోననుభయముకలిగినదికనుక జర్మనుసేనలు రుమేనియా అంతశ్శాంతిరక్షణకై పంపబడినట్లు చెప్పుకొనుచున్నారు.

పోయినడిసంబరు ౨౭వతేదినుండి జర్మనుసేనలు టిమిసొవారాకు చేరుచున్నట్లు ఒకవార్త వచ్చినది. ఈసేనలు బల్గేరియాసరిహద్దునకు పంపబడునట. బహుశా బల్గేరియాఆక్రమణకని ఊహాచేయుటకిది అవకాశమిచ్చినదిగానున్నది,

ఈప్రకారంగా జర్మనులు ఈసారిఇటలీతో కలిసి గ్రీసులోనో ఆఫ్రికాలోనో యుద్ధముచేస్తారనికొందరు, కాదుకాదు బల్గేరియామరియు యుగోస్లావియా రాజ్యాలనాక్రమిస్తారనికొందరు. కాదుఫ్రాన్సులో ఇదివరకుఆక్రమించక వదలినభాగమునుకూడ ఆక్రమిస్తారనిమరికొందరు అనుకొనుటకు ఒకవంకఅవకాశములిచ్చి, హిట్లరు ఇంకొకవంక జర్మనీలో ఇదిగోత్వరలోనే బ్రిటనుపైకి మనసేనలుపోయి మనవిజయమును పరిపూర్ణముచేయగలవు. అనిప్రచారము చేయించుచుండుటగూడహిట్లరుఉద్దేశ్యముతనముందుదండయాత్ర ఎటుజరిగేది ఎవరికినినమ్మకముగా తెలియకుండాఉంచవలెనని ఉద్దేశ్యమేమోయని అనుమానించవచ్చును.

బల్గేరియా, జర్మనీల సంబంధపు నిర్ణయయత్నము

రిబ్బనుట్రాపుగారితో బల్గేరియాప్రధాని సంభాషణలు

జనవరి ౩ వతేదిన బల్గేరియాప్రధాని ఫిలావుగారు వియన్నాచేరి, వైద్యచికిత్సకై వియన్నా వచ్చినట్లు ప్రకటింపబడినదిగానిరిబ్బన్ ట్రాపుగారితో వీరుసంభాషణలు జరిపెదరని కొందరనుచున్నారు, ప్రస్తుతంవియన్నాలో నాజీప్రముఖులనేకులున్నారట. ఈసంభాషణల ఫలితముగ బల్గేరియా జర్మనీలసంబంధములు నిర్ణయించబడగలవనిబ్లినువిలేఖరి వ్రాయుచున్నాడు,

రుమేనియాలో జర్మను,ఇటలీలమీద ప్రతికూలప్రచారము

త్వరలోనే బ్రిటనువిజయముగాంచుననియు, అప్పుడు రుమేనియాకోల్పోయిన రాజ్యభాగములు మరలరుమేనియాకు చేరుననియు, కావున జర్మనీతో స్నేహసంబంధములను పెట్టుకొనకూడదనియు ఉద్బోధించుకరపత్రములు రుమేనియాలోని కొన్నిరాష్ట్రములలో విరివిగ పంచిపెట్టబడుచున్నవి. అక్సిసురాజ్యములతో స్నేహసంబంధములను తగ్గించుకొనవలయునను ప్రచారమువెక్కువగుచున్నది. ఒక్కఐరను గార్డుపక్షముతప్ప మిగతఅన్నిపక్షములకు చేరినవారు ప్రస్తుతముసమేనియాస్థితికి అక్సిసురాజ్యములే కారణమని తలచుచున్నట్లు లండనునుండి ఒకవార్తవచ్చినది.

పటేల్ పట్వారీల బోధనా పాఠశాల

ఈ రాష్ట్రమందు పటేల్ పట్వారీపరీక్ష ప్రతి సంవత్సరము అన్ని జిల్లాలలో జరుగుచున్నది. సనదు లేనివ్యక్తి పైపనిలో ప్రవేశించినప్పుడనేక వస్తుల పైన అతిరితభ్రమజరుగుచున్నది. పిమ్మట అతిడెవ్విబోనష్టకష్టములయెదురుకొని విఫలుడగుచున్నాడు. ఎందుకనగా పటేలుపట్వారీతర్ఫియతుకొరకు పాఠశాలలుగాని కమేటీలుగాని ఇంతవరకేర్పడలేవు పటేల్ పట్వారీపనిని సామాన్యవ్యక్తి నిర్వహించవచ్చునని అధికారులాశయముకావొలు. పటేల్ పట్వారీలు పల్లెటూళ్ళకు పట్టుగొమ్మలు. వారిపని రాజ్యాంగమునకు ప్రునాది. కాబట్టి వారికిపని నేర్పుపాఠశాలలత్యవసరముగాన, దీనివిషయమై ప్రభుత్వమువారు శ్రద్ధవహించెదరని నమ్ముచున్నాను.

ఇట్లు
గం॥ శాయిరెడ్డి,
సాబఖు పటువారి
జీడికల్ (జన్గాం)

ప్రకటించబడని వ్రాతలు

ఈక్రింది విషయములనుగూర్చి మాకు చేరినవ్రాతలు ప్రకటించజాలనందుకు విచారపడుచున్నాము:

౧) వకుళాభరణ వెంకటనరసయ్యగారు పంపిన "కృషీకునిశ్రమలు లెక్కించిచెప్పుట" యన్న ఇత్యాది పద్యములు

౨) శ్రీప్రతాపగిరి లక్ష్మీనృసింహస్వామియుత్సవము

౩] రచనాశక్తియొగొప్ప

౪) కఠినశిక్షబొందినవాని విడుదల

౫) శారదాబిల్లు—సనాతనుల కృషిఫలితము

౬) బాబేహుకూమత్ బాతాఖానీ

౭) ఉపాధ్యాయునికి నాజరుగారిఆదేశము

౮) (రాయపర్తివార్త)

సాంవత్సరీక దినప్రకటన, ఇట్టివిప్రకటనఛార్జి ఇచ్చి వేయించుకొనదగినవి.)

౯) బాల్యవివాహనిషేధశాసనము ఎత్తివేయుట సనాతనులదుష్ప్రచారము (శాసనసభవారి తీవ్రము తీవ్రంగావిమర్శించేజాబులు చాలా మాకు చేరినవి. వాటినిప్రకటింపజాలము, ప్రకటించుట వలన లాభమున్ను లేదు]

౧౦ "ఖానసుమారి"

౧౧] కరీంనగరముజిల్లా జగిత్యాలతాలూకాలో నర్సిములపల్లినుండివచ్చిన "ఒకఅన్యాయపువార్త" వ్యక్తిదూషణబాధ్యత ఎక్కువగానున్నది)

౧౨] విశ్వబ్రాహ్మణులకు విజ్ఞప్తి (ఇందులోను వ్యక్తిదూషణకై బాధ్యతఎక్కువగానున్నది)

౧౩) మనఉపన్యాసకులు

పన్నియ్యలేక పరపపదించినాడు

కరీంనగరం తే-౩-౮-౫౦ ఫ

చానంటయను గ్రామం కరీంనగరంతాలూకాలోనిది. కిస్తుల మాల్గుజారీరకం వెళ్లక కిస్తుగానకుకంకనాల నర్సయ్యయను రైతు ౧-౩-౫౦ఫ నాటిరాత్రి ఉరిబెట్టుకొని ఆత్మహత్యచేసుకున్నాడు. ఈయేడు కరీంనగరంజిల్లా యంతటను పునాసఅబీపంటలు పోయినవి. ఈగ్రామంలోకూడ పంటలుపండలేదు. పై రైతుకునిన్ని నాలుగెకరాలయేతంతపంట కూడపండలేదు తనకుటుంబపోషణను యేమిలేకుండచేసుకొనియున్న అమ్మి కిస్తు చెల్లిస్తామంటే అతనియింట్లో ధాన్యమేమియు లేదు. అమ్మటకు వేరేయేమియు లేకుండఅయినది. ఈజిల్లాకు ప్రత్యేకపు మాఫీలుయేమియులేవు. పునాస, అబీ, కిస్తులకు మేకాక నిరుడు పునాసబరాయింద కిస్తుగూడ వసూలుచేస్తున్నారు. ఈ మూడుకలసి ఈరైతుదాదాపు ౭౦ రూ॥ ఈకిస్తు కు చెల్లించవలసియున్నది. సాహుకార్లు అప్పుఇచ్చుటలేదు. పటేలుపట్వారీలు కిస్తుకొరకు బాధించసాగిరి. ఇకపైకిస్తుచెల్లించుటకు తెరువేమియు గానక ౧-౩-౫౦ఫ నాటిరాత్రి ఆత్మహత్యచేసుకొనెను. నేడుపోలీసులువచ్చి పంచునామా చేసుకున్నారు. ఆత్మహత్యచేసుకొనినయతని భార్య భూమికిస్తుబాధకు ఉరిపెట్టుకున్నాడని పోలీసు వారియెదుట వాఙ్మూలమిచ్చినది.

శ్రీవేంకటేశ్వర ఆంధ్రభాషానిలయం

జానకీపురం ౨-౮-౫౦ ఫ

[ఒ-వి]

ఈగ్రామం తాటిపాములపట్టీసంస్థను తాగ్సూర్యాపేటలో చేరినది.

పాఠశాల మొదలగువిజ్ఞానసౌకర్యములుబొత్తిగాలేకపోవుటచేజనులు అవిద్యచేతఅన్నివిధముల దుర్వ్యసనపరులైయున్నారు. యిప్పటికిమూడుమాసములనుండి చందాలరామకవి ఆంధ్రమహాసభ ఆర్గనైజరు గారువచ్చుచు అందమైనశైలిలో భాషయొక్కయు వీధులపరిశుభ్రతయొక్కయు ఆవశ్యకతలనుగూర్చి బోధించి సంఘీభావమేర్పరచి నేడు పైపేరునగ్రంథాలయము స్థాపించిరి.

ఇండో చైనా స్వతంత్ర రాష్ట్రమగుట

[ఫ్రెంచివారిసామ్రాజ్యంలో చేరినట్టిఇండోచైనాను జపానువారుకబళించుటకు యత్నించుచుండినట్లు ఇదివరలో సూచియుంటిమిగదా! ఇపుడింతలో ఇండోచైనా స్వతంత్రరాష్ట్రమని ఫ్రాన్సు ప్రకటించినట్లు "న్యూయార్కుటైమ్సు" పత్రికలో ఒకవార్తవచ్చెనని "ఫ్రీప్రెస్సుజర్నలుకు" సంపాదకుని లేఖరిశ్రవాసినాడు.

సమకాలికాభిప్రాయాలు

సభ్యతకు ఘోరాపచారం

హైద్రాబాదు శాసనసభలో చర్చకుతీసుకొనివచ్చినబాల్యవివాహనిషేధశాసనాన్నితోసివేశారు. ఈపనిచేసినందుకు హైద్రాబాదు సంస్థానంలోని సనాతన హిందసనాయకులు అపరిమితానందాన్ని పొందుతూవున్నారు

సనాతనహిందసులు యేకార్యాన్ని ధర్మరక్షణగా భావిస్తున్నారో అసభ్యతా వైరుధ్యమని ప్రపంచంఅంతా భావిస్తూవుంది. ఈబిల్లువిషయమై సనాతనులు సాగించిన పచ్చిఅబద్ధపు ప్రచారం ముందు మహిళామండలికి మహాపకారంజరిగింది.

స్వార్థముతో కూడుకున్న యీవ్యాఖ్యానికిమేము చింతించడముకాని, హిందువులకుసంబంధించి ఈబిల్లుసందర్భములో తటస్థంగావుండవలసిన ప్రభుత్వసభ్యులూ, మహమ్మదీయసభ్యులూ బిల్లును వ్యతిరేకముగా ఓటుచేయడము చూచిమాత్రం మేము చింతించడమేకాదు. అసహ్యించుకోకుండా ఉండలేము.

సంస్కారంద్వారా సమాజాభివృద్ధికి అశించి ఈబిల్లువిజయానికి దివారాత్రములు పాటుపడినవారుమాత్రం వొకయథార్థాన్ని గ్రహించాలి ప్రజలలో విద్యావ్యాప్తి చేయడం. వారిని ఆవరించిన మౌఢ్యపుమబ్బును తొలగించడము ఈ రెండూ ముందు ముఖ్యం. ఇందుకోసం సంస్కారవాదులు విశేషప్రయత్నం చేయుదురు గాక.

(ప్రజాబంధు)

జనసామాన్య విద్య

హైదరాబాదు గ్రామపునర్నిర్మాణసంఘము వారి ఏర్పాటుచే ఈజనవరి౨వతేదివాడు హైదరాబాదు(దక్కన్) నగరములో రెడ్డివిద్యావసతిగృహంలో "జనసామాన్య విద్యాదినము"ను జరుపుచున్న సందర్భములో ఏర్పాటైన ఉపన్యాసములసభలో మొకటిదిజరిగినది. హైదరాబాదు ప్రజాపక్ష విద్యామహాసభ కార్యదర్శియగు మల్.జి.గాను, బి.ఏ, యల్.యల్.బి. గారు అధ్యక్షతవహించిరి. ప్రజానాయకులును, కాలేజి, హైస్కూల్ల విద్యార్థులనేకులునువచ్చియుండిరి.

మందుముల నరసింగరావు, పండిత నరేంద్ర పక్సేనా, డి హెచ్. దేశాయిగారలు జనసామాన్యవిద్య ప్రాముఖ్యతను గురించి ఉపన్యసించిరి. మొదట బి.కే. నారాయణ్ గారిచే హైదరాబాదు గ్రామపునర్నిర్మాణ సంఘమువారు నగరమందును, జిల్లాలలోను చేసినపనిని గూర్చిన నివేదిక చదువబడెను. వారు ఔరంగాబాదు, పర్భిణి, నిజామాబాదులలో తమ సంఘశాఖలున్నవని చెప్పిరి. హైదరాబాదులో అనేకస్థలాలలో ఆరు విద్యాకేంద్రములున్నవని చెప్పిరి.

నరసింగరావుగారు ఉపన్యసించుచు జనసామాన్యముయొక్క అజ్ఞానమును తొలగించుటకు శ్రద్ధతో ప్రయత్నించవలెననియు, అందుకు జనసామాన్యవిద్య ముఖ్యమనియుచెప్పిరి. ప్రజలును ప్రభుత్వమువారును కలిసి పనిచేసిననేగాని ఇది సాధ్యముకాదనిరి, ఇదేశములలో, విశేషించి రష్యాలో ఈవిషయంలో జరిగిన పనులను వారు వివరించిరి. తుదకు వారు హైదరాబాదుసంస్థానంలో జనసామాన్యవిద్య చాల అవసరమని చెప్పిరి.

పండిత నరేంద్రగారు హైదరాబాదు స్థితిని ఇతరసంస్థానాలస్థితితో పోల్చిచెప్పిరి. హైదరాబాదుసంస్థానము ఎంతధనము వ్యయముచేయుచున్నను ఇంకను వెనుకబడియున్నదనిరి. ఇప్పటి విద్యావిధానముగూర్చి ఉచిత నిర్బంధవిద్యను నేర్పించవలెననిరి.

డి, హెచ్. దేశాయిగారు ఈజనసామాన్య విద్యావ్యాప్తియత్నంలో హైదరాబాదు గ్రామపునర్నిర్మాణసంఘానికి జనులు తోడ్పడవలెనని చెప్పిరి.

అధ్యక్షులగు గానుగారు తమ అంత్యోపన్యాసములో విద్యనేర్చుకొనుటకు ప్రతిపౌరునికిని హక్కున్నదనియు, విద్యార్థులును యువకులును ఈపనికి పూనుకొనవలెననియు చెప్పిరి.

తుదకు కృతజ్ఞతావందనల సమర్పణతో సభ ముగిసెను.

బల్గేరియా తాటస్థ్యము

బల్గేరియా యుద్ధముచేయుచున్న దేశాలలో దేనిపక్షాన గానిచేరక తటస్థముగానే యుండగలదని బల్గేరియా విదేశాంగమంత్రి పోపోఫ్ గారు డిసంబరు ౩౦వ తేదిన బల్గేరియా పార్లమెంటు సమావేశంలో ఆయవ్యయనివేదనపత్రమునుగూర్చిన చర్చ సమయంలో చెప్పిరి. అట్లు తాటస్థ్యవిధానమును వీడవలసిన అవసరమేదియు రాలేదనికూడ చెప్పిరి. బల్గేరియాలో వామపక్షమువారు రష్యాతో సహకారము చేయవలెనని అందోళన చేయుచున్న సంగతిని బల్గేరియా ప్రధానిగారు చెప్పి, పార్లమెంటు వెలుపల ఏపక్షమువారు ఏమిచెప్పినను ప్రభుత్వము వినబోదని స్పష్టపరచిరి.

ఇటీవల బల్గేరియాలో కమ్యూనిస్టుల ప్రచారము ఎక్కువగుచుండుటచే బల్గేరియా ప్రధాననగరమగు సోఫియాలో రష్యావారి రాజకీయ ప్రతినిధిగారి కార్యాలయంలో ఇపుడున్న అధికారులను మార్చి, కొత్తవారలను ఏర్పాటుచేయుట అవసరమని రష్యాప్రభుత్వమువారు భావించి అట్లేచేయుచున్నారట,

బాల్టికు రాజ్యాలలో లిథుయేనియా, ఎస్టోనియా, లట్వియాలపూర్వపు ప్రధానసేనాధిపతులు ఇపుడు రష్యావారి సేనలో లెఫ్టినెంటు జనరలుగా నియుక్తులైనారు. పోయిన (౧౯౪౦ సం॥) ఆగస్టులో ఈమూడు రాజ్యాలు రష్యావారి సోవియటుయూనియన్‌లో చేర్చుకొనబడిన తర్వాత జరిగినపనియిది,

—

అమెరికాలో క్రొత్తనౌకల నిర్మాణము

అమెరికాలో సుమారు ౨౦౦ వర్తకనౌకలు నిర్మించడానికి ఏర్పాట్లుజరుగుచున్నాయని ప్రకటిస్తూ రూజువెల్టుగారు ఒక్కొక్కనౌక ౭౫౦౦ టన్నులు ఉంటుందనీ మొత్తం ౩౦నుండి ౩౫కోట్ల డాలర్లు ఖర్చుఅవుతుందని తెలియజేసినారు.

ఇవి క్రొత్తనిర్మాణశాలలలో తయారవుతాయనీ ప్రభుత్వయాజమాన్యంకింద ఉంటాయనీ వారనిరి. కొన్నిస్టీమర్లు ఒకసంవత్సరంలోపుగా తయారుకాగలవు.

రూజువెల్టుగారు ఈ కార్యక్రమం బ్రిటనుకు ప్రత్యక్షంగాకాని పరోక్షంగాకాని సహాయపడుతుందోలేదో చెప్పలేననిఅన్నారు.

ఈవిధంగా తెలిపినను క్రొత్తనౌకా నిర్మాణకార్యక్రమం బ్రిటనుకుప్రత్యక్షంగాగాను, అమెరికాకు పరోక్షంగానుసహాయపడుతుందని అమెరికాలో భావించబడుచున్నది,

అమెరికన్ ఆక్షేపణను జపాను అధికారులు తిరస్కరించుట

అమెరికన్ నావికులను జపానుపోలీసులు అవమానంగాచూసి, నిర్బంధించారన్న నేరంపట్ల అమెరికన్ అధికారికఆక్షేపణను జపాను ప్రభుత్వానికి తెలియజేశాడన్న వార్త ఇదివరలో వచ్చినది, జపాను అధికారులు ఈ ఆక్షేపణను తిరస్కరించారు. ఈవిసంగా తిరస్కరించినట్లు తెలియజేసే ఒక ప్రకటనను జపాను మిలిటరీ అధికారులు చేసినారు. రాయబారాలు విఫలమైనవని తెలుపుతూ ఈప్రకటన తెలియజేస్తున్నది.

ఆంధ్ర భీష్మ న్యాపతి సుబ్బారావు పంతులుగారి నిర్యాణము

రాజమహేంద్రవరము, జనవరి ౫

శ్రీ న్యాపతి సుబ్బారావు పంతులుగారు రాజమహేంద్రవరములో తమగృహమున నేటిదినం సాయంకాలము కాలధర్మమొందిరి. మరణించునప్పటికి వీరివయస్సు ౮౫ సంవత్సరములు. ౭౮ సంవత్సరములు వయస్సుగల భార్య ఏకపుత్రుడగు అడ్వకేటు కామేశ్వరరావుగారు మరణించు సమయమున సమీపమునవుండిరి.

జీవితసంగ్రహము

న్యాపతి సుబ్బారావుపంతులుగారు భారతదేశానికి అనేకవిధాలుగా సేవచేసినారు. వీరుతమ ౨౦వ యేటికి బి.ఏ. డిగ్రీనిపొందిరి. ప్పుడు ఆవిరున్న మరికొంతమంది విద్యార్థులైన యువకులున్ను కలిసి మదరాసులో మొదట "హిందూ"దినపత్రికను ప్రకటించుటకు ప్రారంభించిరి అప్పటికి వీరివయసు ౨౨సంవత్సరమాత్రమే. ౨౫వ యేట వీరు రాజమండ్రిలో న్యాయవాదులలో ప్రముఖులైనారు. వీరు రాజమండ్రిలో పురపాలకసంఘం, తాలూకాబోర్డు, జిల్లాబోర్డు ఈ మూడుస్థానిక సంఘాలలోను విరామములేకుండా అధ్యక్షుడుగాను, సభ్యుడుగాను, పనిచేయుచుండెడివారు. వీరిక్కడ గౌరవమేజిస్ట్రేటుగాను, పబ్లిక్ ప్రాసిక్యూటరుగాను ప్రభుత్వన్యాయవాదిగాను పనిచేసిరి ౧౮౯౨ లో ఇండియాకౌన్సిల్సు చట్టము అమలులోకివచ్చినది. వెంటనేవీరు పబ్లిక్ ప్రాసిక్యూటరు పదవిని ప్రభుత్వన్యాయవాదిపదవిని వదలిరి. తరువాత వీరుమదరాసు లెజిస్లేటివు కౌన్సిలులో ౧౯౦౨ మొదలుగా ౧౯౦౮ వరకు వరుసగా మూడుటరముల సభ్యుడుగాపనిచేసిరి. అప్పుడు మదరాసు గవర్నరుగా వుండిన వెన్లాక్ ప్రభువుగారు పంతులుగారి దేశసేవను చాలాప్రశంసించిరి. పంతులుగారు మనఃపూర్వకముగా దేశసేవచేయుదురు. అతిశ్రద్ధగా విచారణచేయుదురు. రాజకీయవ్యవహారాలలో చాలా న్యాయముగా పనిచేయుదురు"అని గవర్నరు వ్రాసెను,

కేంద్రశాసన సభ్యత్వం.

మింటోమార్లే సంస్కరణాలు అమలులోకి వచ్చినతరువాత పంతులుగారు ఇంపీరియలు లెజిస్లేటివు కౌన్సిలులో ప్రజల పౌకర్యాలకోసము పాటుపడి మాహనీయులతో సమానంగా పట్టుదలతో పనిచేసిరి. ఇండియాలో ప్రభుత్వోద్యోగులగురించి విచారణచేయుటకు ఒక సంఘమును నియమించవలెనని వాదించడంలో పంతులుగారు నాయకత్వము వహించారు. ఆసందర్భములో పంతులుగారు చేసిన ఉపన్యాసము భారత రాజకీయ వాఙ్మయంలో చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడినది. ఈపనివిషయంలో పంతులుగారు ప్రామాణికులనుటకేమీ సందేహంలేదు. సివిలుసర్వీసు పరీక్షలను ఇండియాలోను ఇంగ్లాండులోను ఏకకాలంలోనే జరపాలనుచేశ దానికి వీరుచేసిన అనుపమానమైన కృషిని భారతీయులెన్నటికి మరువజాలరు. ఇస్లింగ్టను కమిషను విషయంలోను డిసెంట్రలైజేషను కమిషనులోనుకూడా వీరు చాలా దీక్షగాపనిచేసిరి.

భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి

1885 లో భారత కాంగ్రెసు మహాసభ మొదటిసారి ఇండియాలో యేర్పరచబడెను. 1898 లో మదరాసులో భారత కాంగ్రెసు మహాసభ జరిగినది అప్పుడు సుబ్బారావుపంతులుగారు సన్మానసంఘాధ్యక్షుడుగా ఎన్నుకోబడిరి. 1912 మొదలు 1917 వరకు అయిదేళ్లు పంతులుగారు వరుసగా భారత కాంగ్రెసు ప్రధానకార్యదర్శి పదవిని వహించిరి.

—

కాంగ్రెసుసత్యాగ్రహము

మదనపల్లిలో "ఇండియను ఎక్స్‌ప్రెస్, పత్రికకున్ను, "ఆంధ్రప్రభ" పత్రికకున్ను విలేఖరిగావున్న నూతిరాధాకృష్ణయ్యశ్రేష్ఠి గారు జనవరి ౬ వ తేదీ మధ్యాహ్నం ౧౨ గంటలకు పంచాయితీ బోర్డు కార్యాలయంవద్ద సత్యాగ్రహంచేసిరి. వీరికిజాయింటు మేజస్ట్రేటు యం. శేషాద్రి ఐ సి యస్. గారు ౬ నెలలకఠినశిక్షవేసిరి సి. క్లాసుయిచ్చారు

ఇదేరోజు శ్రీమతి రాజం భారతిగారు (?)నగరసులకు మకరాసు మౌంటురోడ్డులో సత్యాగ్రహమొనర్చినందులకు భారతరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడి చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుచే మూడుమాసములు విధించిరి. రూ ౨౫౦ జుర్మానావిధింపబడెను.

ఇదేరోజు తెనాలిపట్టణపు మున్సిపల్ చేర్మనుఅగు శ్రీరావిసత్యనారాయణచౌదరిగారు తెనాలిలోనూ, ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు కార్యసంఘసభ్యులైనశేకరణ రామస్వామిచౌదరిగారు పెదరావూరు గ్రామంలోనూ, గుంటూరుజిల్లాబోర్డు సభ్యులైన శ్రీ కె. శ్రీరాములుగారు పెదపాలెం గ్రామములోనూ సత్యాగ్రహమొనర్చినందులకు గాను ఆయాప్రదేశములందరెస్టు గావింపబడి తెనాలికి విచారణకుగొనిరాబడిరి.

ఇదేరోజు పలమనేరుతాలూకా కాంగ్రెసు అధ్యక్షుడును చిత్తూరుజిల్లాబోర్డుసభ్యుడును అగు శ్రీ.పి.రాధాకృష్ణనాయుడుగారు పలమనేరుబస్సుస్టాండుదగ్గర యుద్ధవ్యతిరేకపు కేకలువేసినందులకు అరెస్టుచేయబడి చిత్తూరుకు గొనిరాబడిరి. డిప్యూటీమేజస్ట్రేటు సయ్యదుఅహమ్మదుగారు నాలుగుమాసములు కఠినశిక్షవిధించి సి. క్లాసునిచ్చిరి.

శ్రీమతి పాలకోడేటి శ్యామలాంబగారు రాజమండ్రిలో పాలుచౌకులో యుద్ధప్రతికూలమగుకేకలువేసి సత్యాగ్రహము గావించిరి. రాజమహేంద్రవరం జాయింటుమేజస్ట్రేటు ౬ నెలలు విడిఖైదువిధించెను.

జనవరి ౬ వతేదినబాపట్లలో ఎం. మాణిక్యరావుగారు (అడ్వకేటు) నేమదయం గాంధిచౌకువద్ద, యుద్ధప్రతికూలప్రచారంచేసి సత్యాగ్రహంచేయగా అరెస్టుచేయబడిరి, ఒంగోలులో విచారణకై పోలీసువారుతీసుకపోయిరి.

మురాదాబాదుజిల్లా కాంగ్రెసుకమిటీఅధ్యక్షుడగు ఎల్ చౌదరి శివస్వరూప సింగుగారు జనవరి ౫ వతేది మురాదాబాదుజిల్లాలో రాత్రి కాంగ్రెసుఆఫీసులో భారతదేశరక్షణనియమాలక్రింద అరెస్టుచేయబడిరి, వీరుకొలదిరోజులలో తమగ్రామమున సత్యాగ్రహ మొనర్పదలచిరి

కొకినాడలో జనవరి ౬ వతేదినఉదయం శ్రీ పాయపూడి రామమోహనరావుగారు, నగరకాంగ్రెసుసంఘకార్యదర్శి సత్యాగ్రహమొనరించినందున అరెస్టుచేయబడి, మధ్యాహ్నము డివిజనలుమేజస్ట్రేటుగారిచే ౬ నెలలవిడిఖైదు విధింపబడిరి. సి—తరగతిఇవ్వబడెను,

ప్రకటన

తాహూదు ఆబుకారికింది సమస్తాన అమగచింత బాకీవున్న సన్ ౧౩౫౬-సాలు వక సం॥రం ముద్దతుబాబతు ముస్తాజరీమునాఫా లెగకి రు. ౧౦ చొప్పున సర్కారు అహకాం ప్రకారము

హౌస్యాలో ఉదహరింపబడిన ముస్తాజర్లకు మహకమేహాజానుంచి యివ్వబడుతూ వున్నది. ముసమ్మి గట్టయ్యా, వ బాలయ్యకలాల్ సా॥ తిపడంపల్లి. వ ఎ యస్. మల్లయ్య వ॥ కాంతయ్య దరుజీ, సా॥ ఆత్మకూరు హాల్ ముకాంబల్దే హైద్రాబాదు. సదరుమూములాలో మేము చార్నా చార్నా హిస్సేదార్లమని చెప్పుతూ మాకు రకం యివ్వవలసినదిగా కోరుతూవున్నారు. తకుహిస్సాలయొక్క తాయిదులలో వారలు వకతకుశీంనామ తెల్గుది పైనఉదహరింపబడిన

౧. రాజిరెడ్డి వ॥ హన్మంతరెడ్డి కన్‌బి సా॥ ఆల్లీపూరు.
౨. రామన్న వ॥ బాలురెడ్డి కన్‌బి సా॥ లక్‌కల్.
౩. బుచన్న వ॥ చంద్రయ్య కలాలు సా॥ ఆత్మకూరు.
౪. గట్టయ్య వ॥ బాలయ్య కలాలు సా॥ తిపుడంపల్లి.
౫. రాయప్ప వ॥ రోషన్న కలాలు సా॥ లక్‌కల్.
౬. ఐ-యస్-మల్లయ్య వ॥ కాంతయ్య దరుజీ సా॥ ఆత్మకూరు.

ముస్తాజర్లయొక్క దస్తఖతులుగలది పేషుచేసియున్నారు. కన్క యేహిస్సేదారున్న లేక హిస్సేదార్లయొక్క జాయజావిర్సాలకైన యీ తకుశీంనామపైన యేమైనఅభ్యంతరంవున్నయెడల వారలు ఆక్బార్లలో ప్రకటింపబడిన తారీఖునుండి వకవారములోగా మహకమే హాజాలో తమయొక్క వుజరాతులు పేషుచాయవలెను. లేకున్న ముద్దతు గతించినతదనంతరం పేషు కాబడిన తకుశీంనామప్రకారం దరుఖాస్తుగుజార్లకు మహకమే హాజానుంచి రకంయివ్వటంకాగలదు. తరువాత యేదొక వుజర వినుటం కాజాలదు, ఫక్తు.

(షరహికస్తఖల్) మకద్‌గార్ నాజం.

మున్నూరువారి ద్వితీయ మహాసభ

(మా ప్రత్యేకవిలేఖరి)

నాగపూరు ౩౧-౧౨-౪౦

ది ౨౮, ౨౯, ౩౦ డిసెంబరు౧౯౪౦ తేదులలో నాగపూరు నార్మల్‌స్కూలు ఆవరణలో అఖిల భారత తెలుగు మున్నూరువారి ద్వితీయమహాసభ, శ్రీయుత రాజరత్న భాగ్యబాలాజీ రవ్వతుం గారి ఆధిపత్యములో అతివైభవముగ జరిగినది. నిజాంరాష్ట్రము షోలాపూరు పూనా, బొంబాయి, అహమదునగరు, బరోడా మధ్యప్రాంతము బరారు, చాందామొదలగు వివిధప్రాంతముల ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు బరోడా, బొంబాయి హైదరాబాదు, మధ్యప్రాంతములనుండి స్త్రీలును ప్రాతినిధ్యమువహించిరి మహాసభకు ౧౫౦౦వందల ప్రతినిధులు వచ్చియుండిరి సభకు స్థానిక నాయకులును, అధికారులుకూడ విచ్చేసియుండిరి.

ఉదయము౧౧గంటలనుండి మహాసభప్రారంభమైనది ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీయుత రామకృష్ణఅళన్న శ్రీగిరిగారు తమస్వాగతోపన్యాసమును చదివిరి వీరు తమఉపన్యాసములో నాగపూరుచరిత్రలో స్వజాతీయుల ప్రాముఖ్యతను తెలుపుచు రాజాభోంసులేగారి కాలములోను వారితరువాతను మన కులభూషణులగు అకల లక్ష్మయ్య, శెవిటయ్య మొదలగువారు ముఖ్య రాజకీయాధికారులుగ నుండిరనిచెప్పిరి మున్నూరువారు కాపుతెగకు చెందినవారని నిరూపించిరి, ఆహ్వానసంఘాధ్యక్షుల ఉపన్యాసానంతరము ప్రధమ మహాసభకు అధ్యక్షతవహించిన శ్రీయుత రాజరత్న భాగ్య బాలాజీ రవ్వతుంగారు వివిధప్రాంత ప్రతినిధుల ప్రతిపాదనలపై అధ్యక్షపీఠ మలంకరించిరి

అధ్యక్షులవారి కోరికపైవారి ఉపన్యాసమును మహారాష్ట్రభాషలో శ్రీ డేకాపూరువారు చదివిరి

సభకువిచ్చేసిన స్థానిక ప్రభుత్వోద్యోగులలో ముఖ్యులగు శ్రీయుత జస్టిస్ భవానీ శంకరరావు నియోగిగారు తెలుగువారు పరదేశములలో నివసించునప్పుడు జీవనోపాధికి ప్రాంతీయభాషల నేర్చుకొన్నను మాతృభాషను మరువరాదనియు జాతియొక్క సంస్కృతిని నిలుపుకొనవలెనని యు ప్రబోధించిరి, కులపంచాయితీలలో బహిష్కారపద్ధతిమిక్కిలి అనర్థదాయకమైనదనియు దీనివల్ల హిందూజాతికి, దేశమునకు నాశనమునకు లిగినదని కులసంఘము లరలబహిష్కారపద్ధతినివదలిపెట్టి సానుభూతి పొందుటకై ప్రయత్నము చేయవలయుననియు, కులభారముముఖ్యముగా నిర్వాధికులైనయువకులపైనున్నదిగాన నాయత్వాగబుద్ధితో జాతిసేవచేయవలెనని యు చెప్పిరి

౨౯, ౩౦ తేదులలో మహాసభా సమావేశములలో ౧౧ తీర్మానములుచేయబడినవి అతీర్మానముల సారాంశము ఈక్రిందనుదహరింపబడినది (౧) మున్నూరుకాపుకుల చరిత్రవిషయమున నిజాంరాష్ట్రమున్నూరుకాపు చరిత్రపరిశోధక మండలిపక్షమున శ్రీయుత గొండ్లాల పెంటయ్యగారు పంపినవేదికను వివిధప్రాంతములలోని స్థాయిసంఘసభ్యులకు పంపి వారిద్వారా ఆయాప్రాంతములనాయకుల అభిప్రాయములను తెలిసికొని దానిపైన వచ్చే జూలైమాసములో మహాసభ పేరునచ్చువిషయము ఆలోచించుటీర్మానించుట కు స్థాయిసంఘమునకు అధికారమొసగబడినది (౨) మహాసభప్రచారమునకై ఒక త్రైమాసిక పత్రికను నడుపుటకు తీర్మానించబడినది హైదరాబాదులో మున్నూరుకాపు విద్యార్థివసతిగృహనిర్మాణభారము వహించినందులకు నిజాంరాష్ట్రమున్నూరుకాపుయువకమండలివారిని అభినందించుచు అందరును దీనికైఅన్నివిధముల సహాయపడవలెనని మహాసభవారుకోరిరి షోలాపూరు పూనాలనుండివచ్చేనే ఇతరప్రాంతములలోని కుల సంఘములుకూడ త్వరలో కులస్థులజనసంఖ్య తేల్చి స్థాయిసంఘమునకు తెలుపవలెనని కోరబడినది. పార్టీవిభేదములువదలిపెట్టి ఈమహాసభలో అందరుచేరుటకు ప్రయత్నముజరుపవలెనని విన్నవించబడినది సామూహికవివాహములు [illegible] న వివిధప్రాంతములలో [illegible] కొని ఆయాప్రాంతముల స్థాయిసంఘసభ్యులు స్థాయిసంఘమునకు తెలుపవలెను శుభాశుభ సందర్భములలో వైదికపద్ధతితో అన్నిప్రాంతములలో ఒకేవిధముగ జరుపవలయునులో పైవిధముననే [illegible] కలిగియుండవలెను [illegible] [illegible] నెలకొల్పవలెను.

అన్నిప్రాంతాలలో గ్రంథాలయములు స్థాపించవలెను ౧౮ సం॥లకు పైబడిన స్త్రీలు పంచాయితీ కమిటీలలో సభ్యులని ఇవ్వవచ్చును అన్నిప్రాంతాలలో వ్యాయామశాలల నెలకొల్పవలెను వీనికైఅధికముగ ప్రభుత్వముయొక్క సహాయమును పొందవలెను కులస్థులలో ఆర్థికస్థితి పై నచిక్కులు తొలగించుటకై సహకార-పరపతి సంఘముల పద్ధతిపై ఆర్థికసంఘములను అన్నిప్రాంతములలో స్థాపించవలెను చేతిపనుల అభివృద్ధికై పాటుపడవలెను, బాల్యవివాహనిషేధ శాసనములేని దేశీయస్థానములలో ఈశాసనముచేయవలెనని ఆయా సంస్థానముల ప్రభుత్వముల ను సభవారు కోరిరి

స్థాయిసంఘ సమావేశము

ఈసభకు హైదరాబాదునుండి స్థాయిసంఘ సభ్యులగు శ్రీయుతులు గొండ్లాల పెంటయ్య, బొజ్జనరసింహులు మిట్టా లక్ష్మీనరసయ్యగార్లు ను ప్రత్యేకఆహ్వానముపైన నిజాంరాష్ట్రమున్నూరుకాపుయువకమండలి అధ్యక్షులగు శ్రీయుత జేరిజగన్నాయకులుగారును స్థాయిసంఘసమావేశములో పాల్గొనుటకై విచ్చేసిరి శ్రీమతి అక్కిరెడ్డి సుజాతదేవిగారు మహిళాసభలో పాల్గొనుటకై అదేమండలిలో విచ్చేసిరి.

స్థాయిసంఘ కార్యప్రణాళిక ప్రకారము ౨౮, ౨౯ తేదులలో సభలుజరిగినవి

సంవత్సరము చందా
ఇ. హాలీ రూపాయిలు
అరుమాసాలకు
3 రూపాయిలు
(బ్రిటిషిండియాలో
సం॥చందా
రు.౭-౮ ఉల్లారు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses In the Dominion — Best Medium for Advertisement

Volume 15 **Hyderabad-Dn.** **Thursday 9 January 1941** **Number 9**

ఖమ్మంలో యువకులకుశిక్ష.

౨ ఏండ్ల కఠినశిక్ష

హైదరాబాదు(దక్కన్) ఇప్పుడారు: ఖమ్మంలో ఒక సోషలిస్టుసంఘం ఉందని పోలీసువారు పరిశోధించి కని పెట్టినారట. అందులోని ముగ్గురుయువకులను పట్టుకొన్నారు. వారు యుద్ధప్రతికూలముగా ఏమేమో వ్రాసి గోడలపై కాగితాలు అతికించియుండిరట. వారిపేరులు గోటేటి వీరభద్రం, పల్లి చిన్నకృష్ణ, కొండపల్లి కోటయ్య. వారివిచారణ హైదరాబాదులో మొన్నటివరకు స్పెషల్ కోర్టులో జరిగెను. మెజిస్ట్రేటుగారి పేరు సయ్యద్‌మహమ్మద్ దస్తగీరుగారు వారు యుద్ధసహాయమునుగురించి నీతినియమాలపై ఒక ప్రసంగమును చేసి తుదకు నిందితులు తప్పుచేసినారని రుజువైనదనిన్నీ వారికి కఠినశిక్ష విధించుట చాలా అవసరమనిన్నీ వ్రాయుచు రెండేండ్లకైలు కఠినశిక్షను విధించిరి.

‘నవాబుదగా’

హైదరాబాదు(దక్కన్), ఇప్పుడారు: ఈపేరుతో మద్రాసు పత్రికలలో గడబిడలు కలిగించిన పగటిదొంగలకథ అందరికిని తెలిసిపోయినది. హైదరాబాదులో హిందూముసల్మానులు కొందరు జట్టుగా ఏర్పడి బొంబాయి మద్రాసు హైదరాబాదురాష్ట్రాలలో పెద్దపెద్ద షాపులు కొల్లగొట్టుకపోయి బంగారు నగలు వెట్టుకున్నామని చెప్పి రాళ్లు సీసము ఖడ్డీలుకుదువబెట్టి లక్షల ద్రవ్యము అపహరించియుండిరికదా. అట్టివారిలో యిప్పుడు నవాబ్ గులాంకదిర్‌ఖాన్ అనువాడును నవాబ్ నవాబ్‌యార్‌ఖాన్ అనువాడును పట్టుపడినారు కాని వారు జమానతుపై బయటపడినారు. ఇంతవరకు౫౦సీలు డబ్బాలు దొరికినవి వాటిని హైదరాబాదులో ఘటూట్ అంటారు. వాటిలో రాళ్ళు సీసంఖడ్డీలు కల్లినవి, ఇంతవరకువారు మోసగించిన మొత్తము ౧౪౬౨౯౫ రూపాయీలు. ఇంకా దొంగజాడలు తీయుచున్నారు.

బోగందాని ఖూనీవిచారణ

హైదరాబాదు (దక్కన్), ఇప్పుడారు: కొన్నిమాసాలక్రిందట దిలావరున్నిసాబేగం అనేవారసాని వరలక్ష్మిఅనే బోగందానిని చంపియుండినను నేరములో విచారణ జరుగుచుండెను. ఇప్పుడు ఆమెను సెషన్సు కమిటీచేసినారు.

ఆఫ్రికానుండి ఇటాలియ ఖైదీలు బొంబాయికి చేరుట

ఈజిప్టుసమీపంలో పశ్చిమ ఎడారిలో జరిగిన యుద్ధంలో బ్రిటిషుసామ్రాజ్య సేనలకు గొప్పవిజయం కలిగెనుకదా! అక్కడ ఖైదీలుగా పట్టుకొనబడిన ౨౦౦౦౦మంది ఇటలీవారిలోని మొదటిజట్టును జనవరి ౬వ తేదిన బొంబాయి తీసుకొని వచ్చినారు.

వారలలో లిబియాలోని ఇటలీసేనలో రెండవసేనాపతియున్నూ, మరి ముగ్గురు ఇటలీసేనానులున్నూ ౩౦౦ సైనికోద్యోగులును ౧౬౨ మంది యితరసైనికులునుగలరు. వీరినందరిని బొంబాయిపుర వీధులగుండా బ్రిటిషుసేనల కావలాక్రింద నడిపించితీసుకొని వెళ్ళిరి.

భారతసైనికులే వీరినందరిని ఈజిప్టునుంచి యిండియాకుతీసుకొనివచ్చినారు. భారత సైనికులు యింతికాలం ఎడారిలోఉన్నప్పటికిన్నీ తమవాళ స్టీమరులలో ప్రయాణం చేసినప్పటికిన్నీ చాలా ఆరోగ్యంగా నేవున్నారు. వీరు స్టీమరువద్దనుండివచ్చి గాంగువేవద్ద బారులుతీరినిలబడ్డారు, పన్నీలను అమర్చిన తుపాకులనుధరించిన బ్రిటిషుపోల్ జర్లను జట్టికిరెండుప్రక్కల నిలబెట్టినారు.

జర్మనుకార్మికులలో అశాంతి

జర్మనుకార్మికులలో అశాంతి వ్యాపించుచున్నదని బ్రిటిషుఅధికారులు తెలుపుచున్నారు. నాజీలు నిరంకుశముగ నిర్దయగ పరిపాలనము సాగించుచున్న దేశమునందలిప్రజలగు కార్మికులను జతేపరుపజాలకున్నారట. కార్మికుల జీవనవేతనములకై ప్రభుత్వము నిర్ణయించిన మొత్తముకన్న ఎక్కువనిచ్చుట నేరమని శాసించబడినందున జర్మని ఫ్యాక్టరీలలో దినమునకు పది మొదలు ౧౨ గంటలకాలము కార్మికులుపని చేయుచున్నారు.

జర్మనీలో మొందుకన్న ఇప్పుడు ౬౦ లక్షల మంది కార్మికులు అధికముగనున్నారు. వీరిలో ౧౨ లక్షలమందివిదేశములలో పట్టుబడినయుద్ధఖైదీలు. మిగత ౨౦ లక్షలమంది సామాన్యులగు జర్మనులు. ఫ్యాక్టరీలలోపనిచేయుచున్న స్త్రీల సంఖ్య యుద్ధము ప్రారంభమైనపిమ్మట 3 లక్షలు అధికమైనది.

రుమేనియాలో విషమ స్థితి

అధికారులు ప్రభుత్వమును జరుపజాలకుండుట

రుమేనియాలో స్థితి రానురాను అధ్వాన్నమగుచున్నది. ప్రభుత్వమువారు పరిపాలనజరుపజాలకున్నారు. చాలమంది కమ్యూనిస్టులు అరెస్టు చేయబడిరి. వారిలోచాలమంది కాల్చిచంపబడుదురట. రుమేనియాలో జర్మనుసైనికులున్నందున వారిగాగ్డులలో నసంతృప్తిచెందిన కొందరు పబ్లింగముగా అసమ్మతిదెలుపుచున్నారు. క్రమ ప్రభుత్వరక్షణకై జర్మనీవారు ప్రస్తుతము అధికారులకు తోడ్పడుచున్నారు. జీవితవ్యయములు విశేషముగా హెచ్చుచున్నవి. ఆహారపదార్థ విక్రయములలో అక్రమలాభములు తీయుచున్నారు. క్రొత్తగాపంపబడిన జర్మనుసైన్యములలో చాలభాగము రష్యాసరిహద్దునను, డాన్యూబు తీరమునకు పంపబడినవి. కొన్నిదళములు యుగోస్లావియా సరిహద్దుకు పంపబడినవి. జర్మనులపై రుమేనియాలో ప్రతికూలాందోళనలు జరిగినవి.

రష్యాప్రభుత్వంవారు, బల్గేరియా, యుగోస్లావియా, హంగరీ, రుమేనియాదేశములనుండి తమరాయబారులను సంప్రదింపులకు మాస్కోకు పిలిపించిరి.

మొదటిపేజి తరువాయి

ల్పినవి. అట్టిబ్రిటిషువిమానాలనుండి ౪ బ్రిటిషు విమానాలు తిరిరాలేదు.

జర్మనీపైకిపోవుచుండే బ్రిటిషువిమానాలు జనవరి ౨,౩,౪ వతేదులలో రాత్రులందు బ్రెమెనులో బాంబులనుపడవేసినవి. అవిఅనేక యంత్రశాలలమీదను, ఓడలనిర్మాణాలమీదను, ఇతరమునకు ఇతరసైనికసామగ్రులమీదనుపడి పైనిర్పుండి చూచేవారికి ఒకశోణమంటలసముద్రంవలె కనిపించునట్లుచేసినవి. ౨వతేదిన వేసినబాంబులవల్ల లేచినమంటలు మరునాడురాత్రి బ్రిటిషువిమానాలు దాడికైవచ్చినప్పటికిన్నీ చల్లారలేదు. ౨వతేదిన యిండియామీదకూడ బాంబులు వేయబడెను. ఈనాటిదాడినుండి ఒకబ్రిటిషు విమానము స్వస్థానము చేరుకొనలేదు. ౪, ౫వ తేదులలో రాత్రులందు వరుసగా ఫ్రెంచి సముద్రతీరమందు జర్మనుసేనలు ఓడలెక్కే రేవులలో ఒకటైన బ్రెస్టుపై బ్రిటిషువిమానాలు తీవ్రమైనదాడులను జరిపెను. ఆరేవులోఉండిన ఒకడిస్ట్రాయరు దెబ్బతినెను. నార్వేసముద్రంలో జర్మనులసామగ్రిసరకొని పోవుచుండే రెండువిమానాలకైనా అదేవిధంగా బాంబులనువేసినవి. ౪వతేదిన బ్రెస్టుపైదాడిలో ఒకజర్మనువిమానాన్ని బ్రిటిషువైమానికులు ఆకాశంలోనే భగ్నంచేసిరి. ఒక బ్రిటిషువిమానం జాడలేదు. ఈరోజు హాలండ్పైకూడ బ్రిటిషువిమానాలు బాంబులనువేసినవి ౫వతేది బ్రెస్టుపై దాడిలో ఒకజర్మను విమానం బ్రిటిషువారికి అడ్డంరాగా క్రిందికికూల్చబడెను.

తాయిలాండు యుద్ధము

తాయిలాండు సరిహద్దులో ఇండోచైనాసంబంధులైన ఫ్రెంచిసేనలకును, తాయిలాండుసేనలకును పోరాటము ప్రశస్తంగా జరుగుచునే యున్నవి. విశేషాలులేవు

పర్దావెనుక ముచ్చట్లు

హైదరాబాదులో హిందూ ముస్లిం వ్యక్తుల ప్రయత్నాలు

(స్వ. వి.)

కొందరు హిందువులు కొందరు ముసల్మానులు ఏదోఒకగట్టిసమాధానానికి రావలెనని ప్రయత్నాలు దాపుచాపుగా చేయుచున్నారని వదంతులవలననిని హిందూప్రజామండలివారు మేమున్నూ ఉన్నామయ్యా? మమ్ములనువదలిహిం దువులపక్షాన మాట్లాడేవారెవరయ్యా, అని ఆక్షేపపూర్వకముగా ఒకప్రకటనచేసినారు. అందుపై తిన్నగా వ్యవహారం పత్రికలకెక్కినది.

ఇదియిట్లుండగా ఇత్తెహాదు ముసల్మానువారూ కసక్ గందరగోళములో పడినారు. ముసల్మానులకు ముఖ్యప్రతినిధిసంస్థ ఇత్తెహాదు సంఘముండగా ఎవరయ్యా మాకు తెలియకుండా మాట్లాడేవారు? అని వారున్నూ సవాలువేసినారు. పైగా వారిలోవారికేగొల్లఅనుమానము కలిగింది. మా ఖాయదెమిల్లత్ నవాబు బహద్దర్‌యార్జంగుబహద్దరుగారు ఇంకా మా నాయకులుగా ఉన్నారు. వారిలో మాకువిశ్వాసముంది వారిని విహామేకు వేరేనాయకుని ఒప్పుకోముఅని బల్లగుద్ది వక్కాణించినారు. ఈగొడ్లాటలంతా ఎందుకోఅని మధ్యపత్రికలఅధిపతులు కొందరు పర్దాలోనిసంగతులేమైనవున్నవా లేక అంతా చిదంబరరహస్యమేనా? మాటలు, వట్లింజలలోని బియ్యంగింజలేనా అని రహస్య పరిశోధన చేయుచున్నారు.

జలాంతర్గాముల నాశానికి క్రొత్త ఆయుధము

బ్రిటిషువారి సృష్టి

బ్రిటిషువారు జలాంతర్గాములకు నాశముచేయుటకై క్రొత్తరకపు ఆయుధమును తయారుచేసినారు. ఈఆయుధంగలపడవ పేరు "కార్వెట్" ఇది తిమింగిలాలకు వేటాడేపడవవలెనుండి మంచివేగము గలిగియుండును. ఇదిపర్తకనౌకలను రక్షించుటకై నిర్మితమైనది. ఇట్టినౌకలుఅనేకములు ఇప్పుడే పనిచేయుచున్నవి. శత్రువులతో కొన్ని విజయాలనుకూడ సాధించినట్లు వార్తలు వచ్చినవట.

మైనరు సంరక్షణకర్త

సికింద్రాబాదు(దక్కన్), ఇప్పుడారు: సికింద్రాబాదులో గతమాసం ఒక క్షత్రియ కుటుంబములో తాతయాతేక తండ్రియా దాను సంరక్షణకర్తఅను వివాదము ఏర్పడగా మద్రాసునుండి పెద్దపెద్దఫీజులనుతిన్న వకీల్లు సికింద్రాబాదునువచ్చి వాదించిపోయిరి. తండ్రిఅమ్మ నర్సాపూరాజయ్య, తాత బ్రొద్దటూరివీరన్న. కోర్టువారు ఉభయులవాదాలు వినుకొని తండ్రికే వివాహ రక్షణకర్తగా ఉండేహక్కు ఉన్నదని చెప్పిరి.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Dn, Editor- S. Prathapa Reddy B. A. B. L.